


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 261, పేజీలు - 08

సోమవారం, మార్చి 9, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




# కాలేజీ అమ్మాయిలకు ఎలక్ట్రిక్ స్కూటీలు

## - మహిళా దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ ప్రకటన




- 2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌లో 100 శాతం ఎలక్ట్రిక్ బస్సులు
- నగరంలోని డీజిల్ బస్సులు జిల్లాలకు తరలింపు
- ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై జీరో ట్యాక్స్ విధానం
- త్వరలో హైదరాబాద్‌కు కాలుష్య విముక్తి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్‌న్యూస్ చెప్పారు. మహిళలకు ఏసీ బస్సుల్లోనూ ఫ్రీ బస్ జర్నీ, కాలేజీలకు వెళ్లే అమ్మాయిలకు ఎలక్ట్రిక్ స్కూటీలపై కీలక ప్రకటన చేశారు. అసెంబ్లీ ఎన్నికల హామీల్లో భాగంగా రాష్ట్రంలో 18 ఏళ్లు నిండి కాలేజీకి వెళ్తున్న అమ్మాయిలకు ఎలక్ట్రికల్ స్కూటీ ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు తాజాగా కాలేజీ చదువుతున్న విద్యార్థినులకు త్వరలోనే ఎలక్ట్రిక్ స్కూటీలు ఇచ్చే ఆలోచన చేస్తున్నామని సీఎం తెలిపారు. త్వరలోనే వాటిని అందజేసే ఆలోచనతో ఉన్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఇచ్చే అవకాశాన్ని అందిపుచ్చుకుని మహిళలు ఉన్నత స్థానాలకు చేరాలని ఆంకాంక్షించారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో సీఎం పాల్గొని ఈ మేరకు ప్రకటన చేశారు.

'మహిళలకు ఎప్పుడు గుర్తింపు ఇవ్వాలనేదే మా లక్ష్యం. తెలంగాణలోని కీలకమైన శాఖలన్నీ మహిళా అధికారులు సమర్థవంతంగా నడిపిస్తున్నారు. ఇటీవల మావోయిస్టుల లొంగుబాటులోనూ మహిళా అధికారులే కీలక పాత్ర. దేశంలో కులాల మధ్యే కాదు స్త్రీ, పురుషుల మధ్య రకరకాల వివక్ష ఉంది. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ వివక్ష ఉంది. కానీ అక్కడ కష్టపడే వారికి గుర్తింపు, ముందుకు వెళ్లేవారికి అవకాశం ఉంది. మహిళ ఆర్థిక శక్తి పెరిగినప్పుడే ఏదేశమైనా అభివృద్ధి చెందిన దేశంగా గుర్తింపు పొందుతుంది. ఇండియాలో మహిళల శ్రమకు గుర్తింపు, ఫలితం లేదు. ఇంటి, ఆఫీస్ పనుల్లో చులకన చూసే మాటలు వస్తుంటాయి. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయాలంటే మహిళల టాలెంట్‌ను గుర్తించి వారిని ప్రోత్సహించే బాధ్యత ఆయా సంస్థలపై ఉంది. వ్యక్తులుగా కొన్ని మనం చేయలేం.

2లో..

# రాష్ట్రపతికి అవమానం.?

## – దీదీ వర్సెస్ ఢిల్లీ



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పశ్చిమ బెంగాల్ వేదికగా దేశ అత్యున్నత రాజ్యాంగ పదవికి, ఒక రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య తలెత్తిన ఈ 'ప్రోటోకాల్ యుద్ధం' ఇప్పుడు భారత రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనలో చోటుచేసుకున్న వరుస పరిణామాలు, ఒక పక్క పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపుతుంటే, మరోపక్క రాబోయే ఎన్నికల కోసం సిద్ధమవుతున్న రాజకీయ పార్టీల మధ్య తీవ్ర స్థాయి వాగ్వివాదానికి దారితీశాయి. రాష్ట్రపతి పర్యటనలో జరిగిన లోపాలను కేంద్ర హోం శాఖ అత్యంత తీవ్రంగా పరిగణించింది. సాధారణంగా ఒక రాష్ట్రానికి రాష్ట్రపతి వచ్చినప్పుడు ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ స్వాగతం పలకడం అనేది కనీస ప్రోటోకాల్. అయితే, పశ్చిమ బెంగాల్ పర్యటనలో ఈ ముగ్గురూ గైర్హాజరు కావడం మొదటి పెద్ద లోపంగా కేంద్రం గుర్తించింది. అంతేకాకుండా, రాష్ట్రపతి బస చేసిన చోట కనీసం మరుగుదొడ్డిలో నీరు లేకపోవడం, ఆమె ప్రయాణించే మార్గంలో చెత్తాచెదారం పేరుకుపోయి ఉండటం వంటి అంశాలు ఒక రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యాన్ని సూచిస్తున్నాయని కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్ మండిపడ్డారు. దీనిపై డార్జిలింగ్

2లో..

## ఎమ్మెల్యేలు కావాలనుకునే

# మహిళలు సిద్ధంగా ఉండండి

## - మహిళా దినోత్సవం వేడుకల్లో సీఎం చంద్రబాబు

- మహిళా ఉత్పత్తుల 'స్వయం ఏపీ' లోగో ఆవిష్కరణ
- 'స్వయం' బ్రాండ్ ఉత్పత్తులకు నేనే బ్రాండ్ అంబాసిడర్ అన్న సీఎం
- ప్రధాని మోదీ, పవన్ తో కలిసి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తామని ప్రకటన
- డ్వాక్రా సంఘాలకు పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ




అమరావతి (ప్రశ్న న్యూస్) రాబోయే రోజుల్లో మహిళలు ఎమ్మెల్యేలుగా చట్టసభల్లో అడుగుపెట్టేందుకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం.. మహిళా సాధికారత, రాజకీయ ప్రాతినిధ్యం, ఆర్థిక అభివృద్ధిపై కీలక ప్రసంగం చేశారు. సృష్టికి మూలమైన మహిళలను పూజించిన చోట సంపదకు లోటు ఉండదని పేర్కొన్నారు. మహిళలకు రాబోయే రోజుల్లో చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలులోకి రాబోతున్నాయని, ఇదొక గొప్ప అవకాశమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు కావాలనుకునే మహిళలు

2లో..

## ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై

# వివక్ష ఉంటుంది

## - కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) 'మహిళ దినోత్సవం రోజే కాదు.. ప్రతి రోజు మహిళలను గౌరవించేలా పరిస్థితులు మారాలి. ప్రొ.జయశంకర్, మాజీ సీఎం కేసీఆర్ లాంటి వాళ్లు ఈ నేలపై నడిచారంటే అందుకు వాళ్ల తల్లులే కారణం'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. పెద్ద ఇల్లు, చిన్న ఇల్లు, పెద్ద కులం, చిన్న కులం కాదు. మహిళలమంతా ఒక్కటే కులం అని కవిత అన్నారు.'ఏ ఇంట్లో పుట్టినా సరే మహిళలపై వివక్ష జరుగుతుంది. భర్త, తండ్రి, అన్న అందరూ మహిళలను తక్కువ చేసేవారే. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలపై క్రైమ్ రేటు 22 శాతం పెరిగింది. ఆడవాళ్ల భద్రత మీ బాధ్యత. అది మీరు వేసే భిక్ష కాదని గుర్తు పెట్టుకోవాలి'అని కవిత డిమాండ్ చేశారు. బంజారా హిల్స్ తెలంగాణ జాగృతి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలతో కలిసి

2లో..

## దేశంలో మహిళలకు భద్రత లేదు..

# నారీ చట్టాలన్నీ పేరుకే

## - ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను మోసం చేశాయన్న షర్మిల
- సూపర్ సిక్స్ హామీలతో చంద్రబాబు నయవంచనకు పాల్పడ్డారని ఆరోపణ
- దేశంలో మహిళలకు భద్రత కరువైందంటూ కేంద్ర ప్రభుత్వంపై ఫైర్



అమరావతి (ప్రశ్న న్యూస్) దేశంలో మహిళలకు భద్రత లేదు. గంటకు 50 మంది మహిళల మీద దాడులు జరుగుతుంటే ఎక్కడుంది నారిశక్తి వందన్ మోడీ అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ప్రశ్నించారు. 'నారీ చట్టాలన్నీ పేరుకే. వికసిత భారత్ వట్టిమాటే. మహిళలను నగ్నంగా ఊరేగిస్తే చోద్యం చూసిన చరిత్ర బీజేపీది. మహిళలంటే కేంద్రానికి ఓటేసే యంత్రాలతో సమానం. ఆకర్షక పథకాలతో మభ్య పెట్టి మోసం చేయడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పరిపాటి'అని వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ లో 3 హామీలు మహిళలకిచ్చి నయవంచన చేశారు అని వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు .'మహాశక్తి కింద 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు 15 వందలు ఇస్తామని చెప్పి రాష్ట్రంలో 1.80 లక్షల మంది మహిళలను మోసం చేశారు. తల్లికి వందనం కింద 20 లక్షల మంది తల్లులకు టోకరా పెట్టారు. ఇంటికి మూడు సిలిండర్లని చెప్పి ఒక్కటే ఇచ్చారు. ఇవ్వాళ గ్యాస్ ధరలు మళ్లీ పెంచి వంటింటిపై భారం మోపారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వంటగ్యాస్ ధరలు పెరిగితే ఆ భారమంతా ప్రభుత్వమే మోసేది'అని వైఎస్ షర్మిల చెప్పుకొచ్చారు.

### - రూ.15వేల కోట్ల విద్యుత్ భారం

'మహిళలకు 3 నుంచి 10 లక్షలకు వడ్డీ లేని రుణాలని హామీ ఇచ్చి 1.18 లక్షల మంది డ్వాక్రా మహిళలను మోసం చేశారు. అంగన్ వాడీలకు, ఆశా వర్కర్లకు హామీలిచ్చి అర్ధరాత్రి అరెస్టులు

2లో..

# ఈసారి నిప్పులు వర్షమే

- తెలంగాణలో 40 డిగ్రీలు దాటిన ఎండలు
- జాగ్రత్తలు తీసుకోవాలన్న వాతావరణశాఖ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మార్చి మట్నదటి వారంలోనే నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. భానుడి భగభగలు, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 8 గంటల నుంచే సూర్యుడు సుర్రుమంటున్నాడు. పది తర్వాత రోడ్లపైకి రావాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. నేడు (మార్చి 8) హైదరాబాద్ నగరంలో పాటు చాలా జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతాయని చెప్పారు. ముఖ్యంగా ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని ప్రజలు

2లో..

## కొత్త హంగులతో తెలంగాణ

# శాసనమండలి భవనం ప్రారంభం

- రూ.30 కోట్లతో పాత భవనాన్ని ఆధునీకరించిన ప్రభుత్వం
- ఈసారి బడ్జెట్ సమావేశాలు ఈ కొత్త భవనంలోనే నిర్వహణ
- ఒకే ప్రాంగణంలో ఉభయ సభలు ఉండేలా రేవంత్ సర్కార్ నిర్ణయం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ శాసనసభ ప్రాంగణంలోని చారిత్రక పాత అసెంబ్లీ భవనం ఇకపై శాసన మండలి (లెజిస్లేటివ్ కౌన్సిల్)గా సేవలు అందించనుంది. అత్యాధునిక హంగులతో ఆధునీకరించిన ఈ భవనాన్ని ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

2లో..

# టీ20 ప్రపంచకప్ 2026 విజేతగా భారత్

- ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై జయభేరీ
- వరుసగా రెండోసారి విజేతగా టీమిండియా



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) టీ20 ప్రపంచకప్ ఫైనల్లో టీమిండియా మరోసారి విశ్వరూపం చూపించింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆదివారం జరిగిన తుది పోరులో న్యూజిలాండ్‌ను చిత్తుచేసి విశ్వవిజేతగా నిలిచింది. ఈ విజయంతో భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. 2007, 2024

2లో..

# బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు ప్రసక్తే లేదు

## – బీజేపీ చీఫ్ రామచందర్ రావు కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి పరిస్థితుల్లో పొత్తు పెట్టుకునే ప్రసక్తి లేదని తెలంగాణ బీజేపీ చీఫ్ త రామచందర్ రావు తేల్చి చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గద్దె దింపాలంటే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలు కలిసి పోటీ చేస్తాయని వస్తున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తులపై వస్తున్న ప్రచారాన్ని రాష్ట్ర ప్రజలు ఎవరూ నమ్మరని స్పష్టం చేశారు. అదే సమయంలో ప్రస్తుతం మిడిల్ ఈస్ట్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై స్పందించిన టీబీజేపీ చీఫ్.. భారత్‌లో చమురు కొరత రాదని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పలువురు బీఆర్ఎస్ నేతలను కమలం


2లో..

## రేవంత్ రెడ్డి

# ఫోన్ ఎత్తడం లేదు

## - మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు తీవ్ర ఆరోపణలు

- రెండున్నరేళ్లుగా సీఎంను కలవడానికి ప్రయత్నిస్తున్నానన్న మోత్కుపల్లి నర్సింహులు
- ఆయన అపాయింట్‌మెంట్ దొరకడం లేదన్న కాంగ్రెస్ నాయకుడు
- 200 సార్లు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయడం లేదని ఆవేదన



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తాజాగా చేసిన ఆరోపణలు సంచలనం రేపుతున్నాయి. ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసి ప్రాణాలు కోల్పోయిన వారికి అండగా ఉండాలని కోరేందుకు తాను ప్రయత్నిస్తున్నప్పటికీ రేవంత్ రెడ్డి ఫోన్ ఎత్తడం లేదని పేర్కొన్నారు.

3లో..

## కాలేజీ అమ్మాయిలకు ఎలక్ట్రిక్ స్కూటీలు

కానీ వ్యవస్థగా ఆ టాలెంట్‌ను గుర్తించి అవకాశం కల్పించవచ్చు. అమెజాన్‌లో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను ప్రపంచానికి విక్రయించేలా అవకాశం కల్పించాం. ఇందిరా బజార్ ద్వారా లోకల్ టాలెంట్‌ను గ్లోబల్ టాలెంట్‌గా తీర్చిదిద్దేందుకు అవకాశం కల్పించాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తారని వారిని చిన్నచూపు చూస్తారు. అందుకే వారి చేతనే బస్సులకు యజమానులను చేసి వ్యాపారాల్లో రాణించేలా అవకాశం కల్పించాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం స్వయం సహాయం సంఘాలకు అవకాశం ఇచ్చాం. 2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్ నగరంలో పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులే నడుస్తాయి. ఇప్పటికే 500 బస్సులు వచ్చాయి. మరో 2300 ఎలక్ట్రిక్ బస్సులు వస్తాయి. వచ్చే డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్‌లో ఒక్క డీజిల్ బస్సు లేకుండా అన్నీ ఈవీ ఏసీ బస్సులు వస్తాయి. ఈ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. పెట్రోల్, డీజిల్ ఆటోలను కూడా ఎలక్ట్రిక్‌గా మార్చుతాం.' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# రాష్ట్రపతికి అవమానం.?

జిల్లా మేజిస్ట్రేట్, సిలిగురి పోలీస్ కమిషనర్ పై తీసుకున్న చర్యల గురించి నివేదిక కోరడం, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచింది.

**- రాష్ట్రపతి ఆవేదన..**

సిలిగురిలో జరిగిన సాంతల్ కాన్ఫరెన్స్‌లో రాష్ట్రపతి స్వయంగా మాట్లాడిన మాటలు ఈ వివాదానికి మరింత బలాన్ని చేకూర్చాయి. తాను రాష్ట్రాన్ని సందర్శిస్తున్నప్పుడు ముఖ్యమంత్రి కలవకపోవడంపై ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గిరిజన సంక్షేమం కోరుకునే కార్యక్రమానికి ప్రజలు రాకుండా అడ్డంకులు సృష్టించారని ఆమె భావించడం గమనార్హం. అయితే, రాజకీయాలకు అతీతంగా స్పందిస్తూ మమతా బెనర్జీని తన 'చిన్న చెల్లెలు'గా అభివర్ణించడం ద్వారా తాను వ్యక్తిగత ద్వేషంతో కాకుండా, రాజ్యాంగబద్ధమైన బాధ్యతతో మాట్లాడుతున్నానని ఆమె స్పష్టం చేశారు. వేదిక మార్పు, తక్కువ మంది హాజరు వంటి అంశాలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆశించిన సహకారం అందలేదని చెప్పకనే చెబుతున్నాయి.

**- మమతా బెనర్జీ ఎదురుదాడి..**

మరోవైపు, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ విమర్శలను పూర్తిగా తిప్పికొట్టారు. అది ఒక ప్రైవేట్ సంస్థ (ఇంటర్నేషనల్ సాంతల్ కౌన్సిల్) నిర్వహించిన కార్యక్రమం అని, ఏర్పాట్లలో ఉన్న లోపాలను తాము ముందే రాష్ట్రపతి సచివాలయానికి లిఖితపూర్వకంగా వివరించామని ఆమె స్పష్టం చేశారు. ప్రోటోకాల్ ప్రకారం ఆమోదించబడిన 'లైనప్'లో తన పేరు లేదని, అందుకే తాను స్వాగతానికి వెళ్ళలేదని ఆమె సమర్థించుకున్నారు. జిల్లా పరిపాలన వైపు నుంచి ఎలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదని చెబుతూనే, బీజేపీ తన రాజకీయ స్వార్థం కోసం రాష్ట్రపతి కార్యాలయాన్ని వాడుకుంటోందని ఆమె ఆరోపించారు. రాష్ట్రపతి సచివాలయ బృందం పర్యవేక్షణలోనే అంతా జరిగిందని ఆమె పేర్కొనడం ద్వారా బాధ్యతను కేంద్రం వైపునకు మళ్లించే ప్రయత్నం చేశారు.

**- ప్రధాని మోదీ రియాక్షన్..**

ఈ వివాదంలోకి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎంట్రీ ఇవ్వడంతో రాజకీయ వేడి పరాకాష్టకు చేరింది. రాష్ట్రపతికి జరిగిన అవమానాన్ని గిరిజన సమాజానికి జరిగిన అవమానంగా ఆయన అభివర్ణించారు. టీఎంసీ ప్రభుత్వం హద్దులు దాటిందని, పశ్చిమ బెంగాల్ ప్రజలు దీనిని గమనిస్తున్నారని ఆయన హెచ్చరించడం వెనుక రాబోయే ఎన్నికల వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది. దీనికి ప్రతిగా టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ "బెంగాల్ వర్సెస్ మొత్తం కేంద్ర వ్యవస్థ" అంటూ చేసిన వ్యాఖ్యలు ఈ పోరును మరింత తీవ్రతరం చేశాయి. దర్యాప్తు సంస్థలు, గవర్నర్, కేంద్ర మంత్రులు అందరూ కలిసి బెంగాల్‌ను టార్గెట్ చేస్తున్నారని ఆయన చేసిన సవాల్, రాబోయే రోజుల్లో బెంగాల్ రాజకీయాలు ఎంత రసవత్తరంగా ఉండబోతున్నాయో సూచిస్తున్నాయి.

## దేశంలో మహిళలకు భద్రత లేదు..

# నారీ చట్టాలన్నీ పేరుకే

చేయించి దారుణంగా అవమానించారు. 2 ఏళ్ల పాలనలో కుటుంబాలపై 15 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం వేసి మహిళలను ఉద్ధరించడానికి చెప్పుకోవడానికి కూటమి ప్రభుత్వం సిగ్గుపడాలి'అని వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- తూర్పుగోదావరిలో షర్మిల రచ్చబండ**

'మరోవైపు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ యాత్ర నేడు తూర్పు గోదావరి జిల్లాలో సాగుతోంది. గోపాలపురం నియోజక వర్గం, దుద్దుకూరు గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమం ద్వారా కరువు పని శ్రామికులు మన్రేగా చట్టాన్ని రద్దు చేయడంపై వైఎస్ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. '100 రోజుల పాటు పనులు కల్పించకుండా, చేసిన పనికి సైతం వేతనాలు ఇవ్వకుండా ఉపాధి పనిని నిర్వీర్యం చేసినట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకం రాష్ట్రంలో పేదరికం నిర్మూలించిన పథకమని,ఇలాంటి పథకాన్ని మోడీ గారు చంపుతుంటే చంద్రబాబు, జగన్ గార్లు ఇద్దరు మౌనంగా ఉన్నారని, చట్టాన్ని నిర్వీర్యం చేస్తుంటే పార్లమెంట్ లో రాష్ట్ర ఎంపీలలో ప్రశ్నించే వారు ఒక్కరు లేరని, మన్రేగా చట్ట పరిరక్షణకు, విబి జి – రామ్ జి ని రద్దు చేసే వరకు ఉద్యమం ఆపేది లేదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది'అని ఏపీ సీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు.

# ఈసారి నిప్పులు వర్షమే

అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గరిష్ట ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 40 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు నమోదయ్యే ఛాన్స్ ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఆకాశం పూర్తిగా నిర్మలంగా ఉండటం వల్ల సూర్యరశ్మి నేరుగా భూమిని తాకుతుందని.. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తీవ్రమైన ఉక్కపోత, వేడి ఎక్కువగా ఉంటుందన్నారు. ఆ సమయంలో బయటకు రాకుండా ఉంటేనే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

తెలంగాణలోని ఉత్తర, తూర్పు జిల్లాల్లో ఎండ ప్రభావం మరీ ఎక్కువగా ఉండనుందని చెప్పారు. నిజామాబాద్, ఆదిలాబాద్, రామగుండం ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఇప్పటికే 36 డిగ్రీల మార్కును దాటాయని చెబుతున్నారు.

నేడు ఈ జిల్లాల్లో పొడి గాలులు వీచే అవకాశం ఉందని ఇక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని చెబుతున్నారు. ఈ మేరకు ఎండ తీవ్రత నుంచి రక్షణ చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణిలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండాలంటున్నారు.

ఆహారం విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని తేలికపాటి త్వరగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలని పండ్ల రసాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వలంటున్నారు. దాహం వేయకపోయినా తరుచూ నీళ్లు తాగాలని తద్వారా శరీరం డీహైడ్రేషన్‌కు గురి కాదని అంటున్నారు. మసాలా ఫుడ్స్, మద్యం, సిగరెట్లకు దూరంగా ఉండాలని చెబుతున్నారు.

## కొత్త హంగులతో తెలంగాణ శాసనమండలి భవనం ప్రారంభం

రాబోయే బడ్జెట్ సమావేశాలు ఈ కొత్త భవనంలోనే జరగనున్నాయి. నిజాం కాలం నాటి ఇండో–సార్సెనిక్ వాస్తుశైలిలో నిర్మితమైన ఈ భవనంలో గతంలో హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీ, ఆ తర్వాత ఉమ్మడి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరిగేవి. 2014 రాష్ట్ర విభజన తర్వాత దీనిని ఏపీ అసెంబ్లీకి కేటాయించారు. అయితే ఏపీ అసెంబ్లీ అమరావతికి తరలివెళ్లడంతో ఈ భవనం నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరింది. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అసెంబ్లీ మరియు కౌన్సిల్ రెండూ ఒకే ప్రాంగణంలో ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఈ హెరిటేజ్ భవనాన్ని పునరుద్ధరించాలని నిర్ణయించారు.

ఆగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ (ఏకేటీసీ) సహకారంతో రూ.30 కోట్లతో 18 నెలల పాటు ఈ పనులు సాగాయి. ఇందులో అధునాతన డ్రైనేజీ, ఎలక్ట్రికల్ సిస్టమ్స్, ఫ్లోరింగ్ పనులు చేపట్టారు. సీఎం, ఛైర్మన్, వైస్ ఛైర్మన్ కోసం ప్రత్యేక ఛాంబర్లు, మీడియా హాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ భవనం పార్లమెంట్ తరహాలో ఎంతో అద్భుతంగా ఉందని, సభ్యులకు అన్ని సౌకర్యాలు కల్పించామని మండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. 2018 నుంచి ఇప్పటివరకు జూబ్లీహాల్‌లో మండలి సమావేశాలు జరుగుతుండగా, ఇకపై ఆ హాల్‌ను ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు వినియోగించనున్నారు. అలాగే ఉభయ సభల సంయుక్త సమావేశాల కోసం కొత్త సెంట్రల్ హాల్ నిర్మించే యోచనలో కూడా ప్రభుత్వం ఉంది.

# ఎమ్మెల్యేలు కావాలనుకునే మహిళలు సిద్ధంగా ఉండండి

ఇప్పటి నుంచే సిద్ధం కావాలని ఆయన ఆకాంక్షించారు. గతంలో ఎన్టీఆర్ హయాంలోనే ఆస్తిలో సమాన హక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేస్తూ, తన ప్రభుత్వంలో కూడా ముగ్గురు మహిళా మంత్రులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని కొనియాడారు. దేశానికి గిరిజన మహిళ రాష్ట్రపతిగా ఉండటం, నిర్మలా సీతారామన్ వంటి వారు ఆర్థిక మంత్రిగా రాణించడం మహిళా శక్తికి నిదర్శనమని తెలిపారు. ఏపీ హైకోర్టుకు కూడా త్వరలో మహిళా సీజే రానున్నట్లు ఆయన వెల్లడించారు.

**- ఆర్థిక విప్లవం - 'స్వయం' బ్రాండ్ ఆవిష్కరణ**

డ్వాక్రా – మెప్మా సంఘాల బలోపేతానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చంద్రబాబు తెలిపారు. మహిళా సంఘాల ఉత్పత్తుల కోసం 'స్వయం' అనే ప్రత్యేక బ్రాండ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ బ్రాండ్‌కు తానే బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటానని ప్రకటించారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ కల్పించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని, నాణ్యత మరియు ప్యాకేజింగ్ మెరుగుపరచడానికి అవసరమైన యంత్రాలను సమకూర్చుతామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం 1.10 కోట్ల మంది సభ్యులున్న ఈ వ్యవస్థ ద్వారా గ్లోబల్ బ్రాండ్‌గా ఎదిగేందుకు 37 సంస్థలతో ఎంఓయూలు చేసుకున్నట్లు వెల్లడించారు.

**- పారిశ్రామికవేత్తలుగా లక్షలాది మంది మహిళలు**

గత ఏడాది కాలంలోనే రాష్ట్రంలో 1.12 లక్షల మంది మహిళలను ఎంఎస్ఎంఈల ద్వారా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దామని ముఖ్యమంత్రి గర్వంగా ప్రకటించారు. వచ్చే ఏడాదిలో మరో 5 లక్షల మందిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యమని, తద్వారా దేశంలోనే అత్యధికంగా 6 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలు ఉన్న ఏకైక రాష్ట్రంగా ఏపీ నిలుస్తుందని పేర్కొన్నారు. తన భార్య భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి హెరిటేజ్ సంస్థను సమర్థవంతంగా నడుపుతున్నట్లే, ప్రతి ఇంట్లో ఒక మహిళా పారిశ్రామికవేత్త ఉండాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు.

**- నా సతీమణి, నా కోడలు మాదిరిగానే**

రాజకీయాల్లోకి వచ్చిన వెంటనే మేం నిర్వహిస్తున్న కంపెనీని నిర్వహించాలని నా సతీమణిని కోరాను. మొదట్లో నిరాకరించినా ఇప్పుడు ఆమె, బ్రాహ్మణితో కలిపి హెరిటేజ్ ను అద్భుతంగా నడుపుతున్నారు. హెరిటేజ్ నుంచి వస్తున్న సంపాదనతో గౌరవంగా రాజకీయం చేస్తున్నాం. నా సతీమణి, నా కోడలు మాదిరిగానే ప్రతీ ఇంట్లోని ఆడబిడ్డ పారిశ్రామిక వేత్తలుగా ఉండాలనేది నా ఆకాంక్ష. వెలుగు ప్రాజెక్టు కింద స్వయం సహాయ సంఘాలను తీసుకువచ్చి పేదరికం నుంచి పైకి తీసుకు వస్తాం. పీ4 ద్వారా 10 లక్షల బంగారు కుటంబాలను 1 లక్ష మంది మార్గదర్శుల ద్వారా సాయం అందిస్తున్నాం. పేదల జీవన ప్రమాణాలు పెరగాలన్నదే నా లక్ష్యం. మహిళల భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేదు. గత పాలకులు గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లను తయారు చేశారు. ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని పదేపదే హెచ్చరిస్తున్నాను – సీఎం చంద్రబాబు నాయుడు.

**- సంక్షేమం-భద్రత**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 'తల్లికి వందనం' కింద ఎంతమంది బిడ్డలున్నా ఒక్కొక్కరికి రూ. 15 వేలు అందిస్తున్నామని చంద్రబాబు గుర్తు చేశారు. 'స్త్రీశక్తి' పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఇప్పటివరకు 50 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగాయని వెల్లడించారు. అలాగే, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేస్తున్నామని, అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పటికీ మహిళలపై ఆ భారం పడకుండా ఉచితంగానే అందిస్తామని స్పష్టం చేశారు. మహిళల భద్రత విషయంలో రాజీ లేదని, వారి జోలికి వస్తే అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు.

**- పాపులేషన్ మేనేజ్‌మెంట్**

మారుతున్న సామాజిక పరిస్థితుల దృష్ట్యా 'పాపులేషన్ మేనేజ్‌మెంట్' అవసరమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించేలా ప్రత్యేక ప్యాకేజీని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పెద్ద కుటుంబాలకు అదనపు పెన్షన్, ట్రిపుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, 60 కేజీల వరకు రేషన్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. మహిళలకే కాకుండా, ఇద్దరు పిల్లలున్న పురుషులకు కూడా రెండు నెలల పాటు మెటర్నిటీ సెలవులు (పితృత్వ సెలవులు) ఇచ్చేలా నిర్ణయం తీసుకోబోతున్నట్లు వెల్లడించారు.

జనాభా తగ్గుదల వల్ల భవిష్యత్తులో వచ్చే ఇబ్బందులను అధిగమించేందుకు ఈ చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మహిళలు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని, ఆర్థికంగా ఎదగడంతో పాటు కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలని చంద్రబాబు కోరారు. 'రైట్స్, జస్టిస్, యాక్షన్' అనే థీమ్ ద్వారా మహిళల హక్కులను కాపాడుతూ, వారిని ఉన్నత స్థానాలకు తీసుకెళ్లేందుకు తన ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.

## ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై

# వివక్ష ఉంటుంది

కవిత కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గివ్ హర్ స్పేస్ అనే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికీ కవిత మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

**- మహిళలు లేకుండా తెలంగాణ ఉద్యమే లేదు**

ముఖ్యమంత్రి 'స్టాండ్ విత్ హర్'అనే ప్రొగ్రామ్‌తో మహిళలను అవమానించారు. మగవాళ్లు ఉంటేనే మహిళలు ముందుకు వెళ్తారనేలా కార్యక్రమం చేయటాన్ని ఖండిస్తున్నాం.'స్టాండ్ విత్ హర్'కాదు.'గివ్ హర్ స్పేస్'జాగృతి నినాదం అని కవిత అన్నారు.ఆడవాళ్లు ఎక్సర్ సైజ్, ఎడ్యుకేషన్, ఎంప్లాయి మెంట్ అనే మూడు "జు" లను ఫాలో అవ్వాలి అని సూచించారు. 'మహిళలు లేకుండా తెలంగాణ ఉద్యమమే లేదు.సామాజిక తెలంగాణ సాధనలో మహిళలే కీలకం. వయసుతో సంబంధం లేకుండా మహిళలంతా రాజకీయాల్లోకి రావాలి. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సాధనతో జాగృతి చరిత్ర సృష్టించింది' అని కవిత అన్నారు.

**- ఆధిపత్యం అనేది ఏ రూపంలో ఉన్నా సహించవద్దు**

'మహిళ దినోత్సవం రోజు మాత్రమే మహిళలను గుర్తిస్తూ ఆర్టికల్స్, స్టోరీస్, గొప్పగా మాట్లాడటం చేస్తుంటారు. ప్రొగ్రెసివ్ గా ఉండే మగవాళ్లు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు చెబుతారు. కానీ ప్రధాన స్రవంతిలో ఉన్న మీడియా, న్యూస్ పేపర్లు, రాజకీయ పార్టీలకు చెబుతున్నా. అదే విధంగా పురుషులు కూడా గుర్తు పెట్టుకోవాల్సింది ప్రతి రోజు మహిళల దినోత్సవమే. ప్రతిరోజు మహిళల దినోత్సవంలా ఉండేలా పరిస్థితులు మారాలి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపునిచ్చారు.'ఇళ్లు, స్కూల్, హాస్పిటల్ ఏదీ నడవాలన్న మహిళలు ఉండాల్సిందే. కొత్తతరం వచ్చి సమాజ సేవ చేయాలంటే మహిళలే కారణం. ఆధిపత్యం అనేది ఏ రూపంలో ఉన్న సరే మహిళలు సహించవద్దు.సామాజిక, పురుషాధిక్యతను ఎట్టి పరిస్థితుల్లో సహించే ప్రసక్తే ఉండొద్దు. వంటింటికి మహారాణి మహిళలే అంటారు. కానీ వంటింటి పాత్రలపై కూడా పురుషుల పేర్లే ఉంటాయి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు.

**- పొలిటికల్ పార్టీలు మహిళలకు అవకాశం ఇవ్వడం లేదు**

'నిజమైన హక్కులు, సమానత్వం, స్వాతంత్రం, స్వేచ్ఛ మహిళకు ఇంకా రాలేదు. బిడ్డను మోసేది మనం. కానీ ఆ బిడ్డలకు పేరు పెట్టే స్వాతంత్రం కూడా మనకు లేదు. సచివాలయంలో, అంగన్ వాడీ లో మహిళ ఉద్యోగులున్నారు. డాక్టర్లు, లాయర్లు, వ్యాపార వేత్తలు, విద్యార్థి, యువజన సంఘాల్లోనూ మహిళలు ఉన్నారు.సమాజానికి సేవ చేస్తామనే మహిళలు చాలా మంది ఉన్నారు. కానీ పొలిటికల్ పార్టీలు వారికి అవకాశం ఇవ్వటం లేదు'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. 'జాగృతిలో మాత్రం మహిళలకు చాలా పెద్ద ఎత్తున అవకాశాలు ఇవ్వబోతున్నాం. ఆడబిడ్డలు ఇంకా అవగాహన పెంచుకునేందుకు లీడర్ ప్రొగ్రామ్ ద్వారా శిక్షణ ఇస్తాం.మనకు 33 శాతం కాదు 50 శాతం వాటా ఉండాలి. ఐతే ముందుగా 33 శాతం అయిన సరే ఒక అడుగు ముందుకు పడాలని అంగీకరించాం'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వెల్లడించారు.

**-మహిళలమంతా ఒక్కటే కులం**

'మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సాధించటంలో దేశ చరిత్రలోనే జాగృతి పేరు సువర్ణాధ్యాయంగా నిలుస్తుంది.జాగృతి అక్కాచెల్లెలు ఢిల్లీలో కూర్చొని ధర్నా చేయటం కారణంగానే మహిళ బిల్లు వచ్చింది. అయితే పోస్ట్ డేటేడ్ అన్నట్లుగా జనగణన కావాలంట. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికైనా మహిళ బిల్లు అమల్లోకి రావాలి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు.

'అగ్రకులాల, రిజర్వేషన్లు ఉన్న కులాల మహిళలే కాదు. అన్ని కులాల్లోని మహిళలు రాజకీయాల్లోకి రావాలి. పెద్ద ఇల్లు, చిన్న ఇల్లు, పెద్ద కులం, చిన్న కులం కాదు. మహిళలమంతా ఒక్కటే కులం. ఏ ఇంట్లో పుట్టినా సరే మహిళలపై వివక్షే. మాట్లాడితే నీవు తెలివి లేని దానివి అని అంటారు. భర్త, తండ్రి, అన్న అందరూ కూడా మనల్ని అలాగే అంటారు. బయటకు వెళితే కూడా చిన్న వాడైనా తమ్ముడి వెంట పంపిస్తారు'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు.

**- మా రక్షణ మీ బాధ్యత..మీరు వేసే భిక్ష కాదు**

'ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టాండ్ విత్ హర్ అనే ఒక ప్రొగ్రామ్ చేశారు. "స్టాండ్ విత్ హర్" అంటూ మహిళలను అవమానించారు. మహిళలతో మగవాళ్లు నిలబడితేనే భద్రతనా మహిళలకు, చిన్న పిల్లలకు రక్షణ ఇవ్వటం ఈ ప్రభుత్వానికి చేతకాదా?'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు.రాజకీయాల్లో మహిళలు ఉన్నదే 0.0003 శాతం. మాకే నిలబడే జాగా లేదు. ఇంకా మీరు మాతో పాటు నిలబడేదేమిటీ' అని కల్వకంట్ల కవిత మండిపడ్డారు.'సర్పంచ్, ఎమ్మెల్యే, మంత్రిగా మహిళలకు అవకాశం ఇచ్చినట్టే ఇచ్చి వెనుక మగవాళ్లే ఉంటారు. "స్టాండ్ విత్ హర్" కాదు. "గివ్ హర్ స్పేస్" అనేది మా జాగృతి నినాదం. పురుషులు ఉంటనే ఆడవాళ్లు ముందుకు వెళ్తారన్నట్లుగా ముఖ్యమంత్రి చేసిన కార్యక్రమాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మగ, ఆడ అనే ప్రభుత్వం ఉండదు. మా రక్షణ మీ బాధ్యత'. మీరు వేసే బిక్షం కాదని ప్రభుత్వ పెద్దలు గుర్తు పెట్టుకోవాలి'అని కవిత హెచ్చరించారు.

**- డబ్బులుంటేనే మహిళకు పవర్**

'ఖచ్చితంగా మన డబ్బు మనమే సంపాదించుకోవాలి.భర్త, పిల్లల సంపాదనపై మనం ఆధారపడవద్దు. మన దగ్గర పైసలు ఉంటేనే మనకు పవర్ ఉంటుంది. ఎక్సర్ సైజ్, ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ ఈ మూడు మాత్రం కచ్చితంగా ఫాలో అవ్వాలి. జాగృతి మహిళలు కచ్చితంగా తమ డబ్బులు తామే సంపాదించుకోవాలి. ఇక బాధ్యతలు అన్ని తీరిన మహిళలకు పిలుపునిస్తున్నా.ఏజ్ తో సంబంధం లేకుండా అందరూ రాజకీయాల్లోకి రావాలి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపునిచ్చారు.

మహిళ దినోత్సవం అనేది జాగృతి సంస్థకు మహిళ శక్తిని నిర్మించే రోజు కావాలి. మహిళలకు నిజమైన స్వాతంత్రం కావాలంటే మహిళ ఆర్మీ, సైనిక శక్తిని నిర్మించాల్సిన అవసరముంది. వ్యాపారవేత్తలు, సైంటిస్టులు, రాజకీయనాయకులుగా మహిళలు ఎదగాలి. పురుషులు మనల్ని ఏదైనా అనాలంటే భయపడే స్థాయిలో ఎదగాలి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపునిచ్చారు.

## టీ20 ప్రపంచకప్ 2026 విజేతగా భారత్

తర్వాత ఇది టీమిండియాకు మూడో టీ20 వరల్డ్ కప్ కావడం విశేషం. మూడు సార్లు టీ20 వరల్డ్ కప్ గెలిచిన తొలిజట్టుగా టీమిండియా రికార్డు నెలకొల్పింది. దాంతోపాటే, ఆతిథ్య జట్టు వరల్డ్ కప్ నెగ్గడం కూడా ఇదే తొలిసారి. అంతేకాదు, టీ20 ప్రపంచకప్ చరిత్రలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి, టైటిల్‌ను నిలబెట్టుకున్న తొలి జట్టుగా టీమిండియా రికార్డులకెక్కింది. సొంతగడ్డపై జరిగిన ఈ మెగా ఫైనల్లో భారత్ ఏకంగా 96 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై ఘన విజయం సాధించి ట్రోఫీని ముద్దాడింది.256 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి కివీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. భారత పేస్ దళపతి జస్ప్రీత్ బుమ్రా తన మ్యాజిక్ బౌలింగ్‌తో కివీస్ పతనాన్ని శాసించాడు. కేవలం 15 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి నడ్డి విరిచాడు. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో వికెట్ కీపర్ టిమ్ సీఫెర్ట్ (52), కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (43) మాత్రమే పోరాడారు. వీరిద్దరూ మినహా మిగిలిన బ్యాటర్లు ఎవరూ క్రీజులో నిలవలేకపోయారు. ముఖ్యంగా డారిల్ మిచెల్ (17), ఫిన్ అలెన్ (9), రచిన్ రవీంద్ర (1) వంటి స్టార్ ప్లేయర్లు విఫలమవడంతో కివీస్ 19 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో బుమ్రా 4, అక్షర్ పటేల్ 3 వికెట్లు పడగొట్టగా హార్దిక్, వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ తలో వికెట్ దక్కించుకున్నారు.అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్.. న్యూజిలాండ్ బౌలర్లపై విరుచుకుపడింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. తొలి వికెట్‌కు వీరిద్దరూ కేవలం 7.1 ఓవర్లలోనే 98 పరుగులు జోడించి శుభారంభం అందించారు. అభిషేక్ శర్మ 21 బంతుల్లోనే 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 52 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత వచ్చిన ఇషాన్ కిషన్ (54)తో కలిసి సంజూ శాంసన్ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ముఖ్యంగా శాంసన్ కివీస్ బౌలర్లను ఊచకోత కోశాడు. 46 బంతుల్లో 5 ఫోర్లు, ఏకంగా 8 సిక్సర్లతో 89 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు వెన్నెముకగా నిలిచాడు. చివర్లో శివమ్ దూబే (26 నాటౌట్) ధాటిగా ఆడటంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగుల భారీ స్కోరు సాధించింది. సూర్యకుమార్ యాదవ్ డకౌట్ అయినా టీమిండియా సమిష్టి ప్రదర్శనతో మూడోసారి ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది.

## బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు ప్రసక్తే లేదు

కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన రాంచందర్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేరారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్? పార్టీలకు అధికారాన్ని కట్టబెట్టారని పేర్కొన్నారు. కానీ ఈసారి బీజేపీకి అవకాశం ఇచ్చేందుకు రెడీగా ఉన్నారని తెలిపారు. గతంలో తెలంగాణను పాలించిన బీఆర్ఎస్ పార్టీ అయినా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అయినా తెలంగాణ రాష్ట్రాన్ని, హైదరాబాద్ నగరాన్ని ఎంఐఎం పార్టీకి ధారాదత్తం చేస్తున్నాయని తీవ్ర విమర్శలు గుప్పించారు.ఇక ప్రస్తుతం ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు కలిసి సంయుక్తంగా చేస్తున్న యుద్ధం విషయంలో కాంగ్రెస్ పార్టీ అసత్యాలు చెబుతూ దేశంలో ఒక భయంకరమైన వాతావరణాన్ని సృష్టిస్తోందని రాంచందర్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని విమర్శించారు. ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో తలెత్తిన యుద్ధం కారణంగా మన దేశంలో ఎలాంటి చమురు సమస్యలు తలెత్తవని భారత్‌కు సరిపడినన్ని చమురు నిల్వలు ఉన్నాయని తేల్చి చెప్పారు.2014 కంటే ముందు భారత్ కేవలం 16 దేశాల నుంచి మాత్రమే ముడి చమురును కొనుగోలు చేసేదని చెప్పిన రాంచందర్ రావు.. కానీ 2014లో బీజేపీ ప్రభుత్వం, నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇలాంటి పరిస్థితులు ఎదురవుతాయనే ముందే గ్రహించి 47 దేశాల నుంచి చమురు కొనుగోళ్లు చేస్తోందని పేర్కొన్నారు. ఈ దేశాల్లో రష్యా కూడా ఉందని తెలిపారు. అందుకే ఇప్పుడు ఇరాన్‌లో యుద్ధం ఉన్నప్పటికీ మన దేశంలో చమురు కొరత వచ్చే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు.2005లో అప్పటి మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ సర్కార్ ఇరాన్‌కు వ్యతిరేకంగా ఐఏఈఏలో ఓటు వేసిన విషయాన్ని గుర్తు చేసిన రాంచందర్ రావు ఆ కారణంగానే ఇరాన్ మన దేశానికి క్రూడాయిల్ నిలిపివేసినట్లు తెలిపారు. ఇది అందరికీ తెలిసిన విషయమని ఆన్ రికార్డ్ అని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు వీళ్లే మళ్లీ ఇరాన్‌కు అనుకూలంగా మాట్లాడుతున్నారని తీవ్రంగా విమర్శలు గుప్పించారు.

## ఢిల్లీ ఉత్తమ్ నగర్‌లో యువకుడి హత్య ఘటన..

# నిందితుడి ఇంటిపైకి బుల్డోజర్



ఢిల్లీలోని ఉత్తమ్ నగర్‌లో తరుణ్ అనే యువకుడి హత్య ఘటన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సమయంలో నిందితులపై కఠిన చర్యలకు దిగింది ఢిల్లీ ప్రభుత్వం. ఈ కేసులో ఇప్పటికే ఏడుగురు నిందితుల్ని అరెస్టు చేసిన ఢిల్లీ ప్రభుత్వం తాజాగా నిందితుడి ఇంటిపైకి బుల్డోజింగ్‌కు దిగింది.మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ (ఎంసీడీ) అధికారులు ఉత్తమ్ నగర్‌లోని ప్రధాన నిందితుడి ఇంటిలోని అక్రమ నిర్మాణాన్ని నేలమట్టం చేసింది. ఇంటికి సంబంధించి అక్రమంగా నిర్మించిన కొన్ని నిర్మాణాలను బుల్డోజర్ ద్వారా ఆదివారం కూల్చివేసింది. ఈ నేపథ్యంలో ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ చర్య ద్వారా హత్య, హింసను సహించేది లేదని ప్రభుత్వం హెచ్చరించినట్లైంది. హోలీ నాడు చెలరేగిన ఘర్షణలో ఒక కుటుంబంపై మరో వర్గానికి చెందిన వ్యక్తులు దాడి చేశారు. ఈ ఘటనలో తరుణ్ అనే 25 ఏళ్ల యువకుడు హత్యకు గురయ్యాడు. ఈ హత్యలో పాల్గొన్న నిందితుల్లో ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో ఒక మైనర్ కూడా ఉన్నాడు.మిగతా నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అరెస్టైన వారిని ఉమర్దీన్ (49), జుమ్మాదీన్ (36), కమ్రుద్దీన్ (36), ముస్తాక్ (46), ముజాఫిర్ (25), తాహిర్ (18)తోపాటు ఒక మైనర్ ఉన్నాడు. ఈ ఘటనపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. ఢిల్లీ సీఎం రేఖా గుప్తా కూడా తరుణ్ హత్యపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని, మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

# రేవంత్ రెడ్డి ఫోన్ ఎత్తడం లేదు

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం తాను 200 సార్లు ఆయనకు ఫోన్ చేసినట్లు మోత్కుపల్లి నర్సింహులు తెలిపారు. తనకు కనీసం ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో తాను ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయాంలో కేబినెట్ మంత్రిగా చేసినట్లు గుర్తు చేసుకున్న మోత్కుపల్లి నర్సింహులు తన జాతి ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్దామంటే అవకాశం ఇవ్వడం లేదని ఆరోపించారు. తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చిన మోత్కుపల్లి నర్సింహులు ఈ వ్యాఖ్యలు చేశారు. దశాబ్దాలుగా సాగిన ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసి.. ఆ పోరాటంలో అమరులైన వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరేందుకు తాను ప్రయత్నిస్తే అపాయింట్‌మెంట్ దొరకడం లేదని లేదని తెలిపారు. తమకు 5 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తే మాదిగ భవనం నిర్మించుకుంటామని మోత్కుపల్లి వెల్లడించారు.ఇక ఇటీవల హైదరాబాద్‌లో మాదిగ ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ కమిటీ నిర్వహించిన ధన్యవాదాల సమావేశానికి తనకు ఆహ్వానం అందలేదని మోత్కుపల్లి నర్సింహులు తెలిపారు. సీఎం పిలవడం లేదు కాబట్టి ఆ సమావేశ నిర్వాహకులు కూడా తనను పిలవలేదేమోనని చెప్పారు. తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి ఎంత కాలం ముఖ్యమంత్రి కుర్చీలో ఉంటారో తన భుజాన మోస్తామని ఆయనకు చెప్పినట్లు వివరించారు. అయినప్పటికీ తాను ఏం పాపం చేశానో తనకే తెలియదని వందల సార్లు ఫోన్ చేసినప్పటికీ.. తనకు అపాయింట్?మెంట్ మాత్రం ఇవ్వడం లేదని మోత్కుపల్లి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి ఇలా చేయడం చాలా బాధాకరమని పేర్కొన్న మోత్కుపల్లి, రేవంత్ రెడ్డి మాదిగ కులాన్ని పట్టించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మాదిగలు పార్లమెంట్‌లో అడుగు పెట్టొద్దన్నట్లు తమ వర్గం వారికి టికెట్లే ఇవ్వలేదని ఆరోపించారు. రాజ్యసభ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలుగా మాదిగలకు సరైన అవకాశం ఇవ్వకుండా తమను చట్టసభల్లో అడుగే పెట్టొద్దన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. వందల కార్పొరేషన్లు వేస్తే అందులో ఒక్కటే మాదిగలకు ఇచ్చారని అసహనం వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించకుండా మనం కలిసి ఉన్నాం, కలిసి ధావత్‌లు చేసుకుందాం అని చెబితే వాటితో ఎవరికి సంతోషమని ఈ సందర్భంగా మోత్కుపల్లి ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిపై తమకు ఎలాంటి కోపం లేదని పేర్కొన్న ఆయన.. తమ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.మాదిగలు రాజ్యాధికారం కోసం సంఘటితం కావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా మోత్కుపల్లి పిలుపునిచ్చారు. అందుకోసమే మాదిగ మహాశక్తి (ఎంఎంఎస్) అనే సంస్థను ప్రారంభించినట్లు తెలిపారు. ఎంఎంఎస్ అంటే ఒక రాజకీయ పార్టీ కాదని జాతి ప్రయోజనాల కోసం పని చేసే సంస్థ అని స్పష్టం చేశారు. మాదిగల వద్ద రాజకీయంగా ఓట్లు ఉన్నాయని వాటిని సరిగ్గా ఉపయోగించుకుంటే ఎవరినైనా అధికారంలో ఉంచవచ్చని అదే సమయంలో ఎవరినైనా అధికారం నుంచి దించేయవచ్చని సంచలన వ్యాఖ్యలు చేశారు.మాదిగ మహాశక్తి డెసిషన్ మేకర్?గా ఉండబోతోందని పేర్కొన్నారు. చట్టసభల్లో మాదిగల హక్కులను తీసేసి అందరం కలిసి ఉంటామని అనడం ఏంటని నిలదీశారు. తన జీవితంలో రేవంత్ రెడ్డి చేసిన ఒకే ఒక్క మంచి పని ఎస్సీ వర్గీకరణ అని తెలిపారు. ఈ నిర్ణయంతోనే తనకు రేవంత్ రెడ్డిపై ఉన్న అభిప్రాయాన్ని మార్చుకుని మాదిగ జాతిని కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా చేయడం కోసం ఈ ఎంఎంఎస్ పెట్టానని వెల్లడించారు. తాను రేవంత్ రెడ్డి విషయంలో పాజిటివ్‌గానే ఉన్నానని కానీ ఆయనే నెగిటివ్ అయ్యేలా చేసుకుంటున్నారని విమర్శించారు.

## ప్రియుడ్ని విడుదల చేయాలంటూ మొబైల్ టవర్ ఎక్కిన మహిళ.. తర్వాత ఏం జరిగిందంటే?

పాట్నా: ఒక మహిళ అదృశ్యం కావడంతో ఆమె కుటుంబం ఫిర్యాదు చేసింది. దీంతో మహిళ ప్రియుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇది తెలుసుకున్న ఆమె మొబైల్ టవర్ ఎక్కింది. (Woman climbs mobile tower) ప్రియుడ్ని విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో పోలీసులు ఆమె ప్రియుడిని అక్కడకు తీసుకువచ్చారు. బీహార్‌లోని గోపాల్‌గంజ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బంకట జాగిర్దారి గ్రామానికి చెందిన ఒక మహిళ, పవన్ చౌహాన్ ప్రేమించుకున్నారు. అయితే మార్చి 5న ఆ మహిళ అదృశ్యమైంది. ప్రియుడు పవన్ కిడ్నాప్ చేసినట్లు ఆమె కుటుంబం అనుమానించింది. పోలీసులకు పిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో పోలీసులు పవన్‌ను అదుపులోకి తీసుకున్నారు.కాగా, ఈ విషయం తెలుసుకున్న ఆ మహిళ మొబైల్ టవర్ ఎక్కింది. తన ప్రియుడ్ని విడుదల చేయాలని డిమాండ్ చేసింది. లేకపోతే అక్కడి నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది.మరోవైపు పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఆమెకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. ఫలితం లేకపోవడంతో అదుపులోకి తీసుకున్న పవన్‌ను అక్కడకు తీసుకువచ్చారు. ఫోన్‌లో ఆమెతో మాట్లాడించారు. దీంతో ఆ మహిళ మొబైల్ టవర్ నుంచి కిందకు దిగింది.ఈ సంఘటనపై తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారి తెలిపారు.

## ఒక్క రూపాయికే ప్రీమియం షూస్.. భారీగా ఎగబడ్డ జనం.. పోలీసుల లాఠీఛార్జ్

భారీ ఆఫర్లు అంటే చాలు.. జనం ఎగబడి పోతున్నారు. వ్యాపార సంస్థలేమో జనాన్ని ఆకట్టుకునేందుకు రకరకాల ట్రిక్స్ ప్రయోగిస్తున్నాయి. ఇలాంటి ప్రకటనలతో గందరగోళ వాతావరణం ఏర్పడుతున్నా జనాలు మారడం లేదు. తాజాగా కేరళలో ఒక షాపు యాజమాన్యం ప్రకటించిన ఆఫర్.. చివరికి వినియోగదారులపై లాఠీఛార్జి వరకు వెళ్లింది. కేరళలోని, కోజికోడ్‌కు చెందిన ఒక ఫుట్‌వేర్ షాపు తాజాగా ఒక ఆఫర్ ప్రకటించింది.ఒక్క రూపాయికే ప్రీమియం షూస్ అందిస్తామని ప్రకటించింది. కాకపోతే.. అది రూపాయి నోటు తీసుకొస్తేనే. ఒక్క రూపాయి నోటు తీసుకొచ్చిన మొదటి 100 మందికి ఆదివారం ఉదయం తమ షాప్ వద్ద ప్రీమియమ్ షూస్ అందిస్తామని యాజమాన్యం ప్రకటించింది. దీంతో చాలా మంది వినియోగదారులు ఈ ఆఫర్‌కు ఆకర్షితులయ్యారు. వందల సంఖ్యలో, రూపాయి నోటుతో ఆదివారం షాపు వద్దకు చేరుకున్నారు. కొందరైతే శనివారం అర్ధరాత్రి రెండు గంటల నుంచే షాపు వద్దకు చేరుకున్నారు. చాలా దూర ప్రాంతాల నుంచి, ఇతర జిల్లాల నుంచి కూడా జనాలు వచ్చారు. ఆదివారం ఉదయం కల్లా జనాలు భారీగా పోగయ్యారు. దీంతో ఈ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ స్తంభించిపోయింది.అర్ధరాత్రి నుంచే జనాలు వేచి ఉండటం, భారీ సంఖ్యలో కస్టమర్లు రావడంతో షాపు వద్ద గందరగోళ పరిస్తితి తలెత్తింది. వందల సంఖ్యలో జనాలు ఒకరిపై ఒకరు తోసుకుంటూ ఉన్నారు. అనేకసార్లు తోపులాట జరిగింది. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించినా సాధ్యం కాలేదు. చివరికి పరిస్తితి అదుపుతప్పడంతో కస్టమర్లపై లాఠీఛార్జి ప్రయోగించాల్సి వచ్చింది. ఎలాగోలా పోలీసులు జనాల్ని చెదరగొట్టారు. అయితే, దీనంతటికీ కారణమైన షాపు యాజమాన్యాన్ని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

## కాపర్ దొంగల ముఠా సభ్యుల అరెస్ట్

### – సీఐ దేవయ్య వెల్లడి




తాండూర్ : తాండూర్ సర్కల్ పోలీస్ పరిధిలో, బెల్లంపల్లి నియోజకవర్గంలోని పలు పోలీస్ స్టేషన్ ల పరిధిలో వ్యవసాయ మోటార్లు, ట్రాన్స్ ఫార్మర్లను దొంగిలించి రాగి వైర్లు, సిల్వర్ తీగలను విక్రయిస్తున్న పదిమంది దొంగల ముఠా సభ్యులను ( Copper thieves ) పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి దొంగిలించిన కాపర్‌ను స్వాధీనం చేసుకుని, వారిని రిమాండ్ కు తరలించినట్లు తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవయ్య (CI Devaiah) తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.తాండూర్ సర్కిల్ పరిధి, వివిధ గ్రామీణ ప్రాంతాల్లో 21 ట్రాన్స్ ఫార్మర్లు చోరీకి గురయ్యాయని తెలిపారు. పోలీసులు సమన్వయంతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టామన్నారు. అరెస్టు అయిన వారిలో రాజీవనగర్ కు చెందిన మంతెన మల్లేష్, మాదారం త్రీ ఇంక్లైన్ చెందిన దర్శనాల రమేష్, దూట వంశీ, దుర్గం మల్లేష్, ద్వారకాపూర్‌కు చెందిన జవ్వాజి రమేష్, శ్రీరాంపూర్‌కు చెందిన పస్తం శ్రీనివాస్, కిష్టంపేట కు చెందిన తోడేటి వెంకటి, తంగళ్లపల్లికి చెందిన కొడిపె సాయి కిరణ్, తురుపటి మల్లేష్, కోయ సురేందర్ ఉన్నారని తెలిపారు.నిందితుల నుంచి సుమారు రూ.50 వేల విలువ గల కాపర్ వైరు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. చెడు వ్యసనాలకు బానిసై జల్సాగా బతకాలనే ఉద్దేశంతో తప్పుదోవ పట్టారన్నారు. దొంగల ముఠాను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బంది రాము, రాజేశ్, నరేష్ లను సీఐ దేవయ్య, ఎస్సై సౌజన్య అభినందించారు.

# మార్కెట్ లో తయ్ తక్క ఆటలో దొరికిందోవరు.?

- పెద్ద మార్కెట్ లో గద్దల మోసాలు.? కనికట్టు కనిపెట్టిన “విజిలెన్స్ అధికారులు”.
- ”3”రోజుల క్రితం బోయిన్ పల్లి మార్కెట్ లో విజిలెన్స్ దాడులు, ముందే సమాచారం ఇచ్చిన సిబ్బంది. జాగ్రత్త పడ్డా కమీషన్ ఏజెంట్లు.
- ”శనివారం ఉదయం 9:30 గంటల నుంచి తనిఖీలు చేపట్టిన విజిలెన్స్ అధికారులు”.
- మ్యాటర్ లీక్, మాయగాండ్లు జంప్, పదుల సంఖ్యలో దొరకాల్సిన వాళ్లు 5 గురే చెయ్ చిక్కారు
- నెల మాముళ్లు కక్కృతికి మార్కెట్ సిబ్బందే దొంగలకి సపోర్ట్. అసలు వదిలి కొసరు పై దాడులు
- అసోసియేషన్ కార్యదర్శి చంద్రారెడ్డిని వదలని ఆఫీసర్స్, అనుమానితులను ప్రశ్నించిన విజిలెన్స్ అధికారులు.
- లైసెన్స్ దారులు, కాంటల పై ఆరా, తక్ పట్టి, గుమాస్తాలను నిలదీత.
- ”4 విజిలెన్స్ అధికారులు, యూనిఫాంలో ఉన్న నలుగురు సిబ్బందితో మార్కెట్ లో తనిఖీలు.







కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో గత మూడు రోజుల క్రితం “విజిలెన్స్ అధికారులు” దాడులు చేసినట్లు సమాచారం .గత కొన్ని రోజులుగా “ప్రజాప్రశ్న న్యూస్ టైం”లో వరుస కథనాలు ప్రచురిస్తున్న విషయం విదితమే! అలాగే సామాజిక వేత్తలు, మేధావులు తదితరులు వ్యవసాయ డైరెక్టర్,మార్కెటింగ్ డైరెక్టర్, విజిలెన్స్ అధికారులకు లిఖితపూర్వకంగా లేఖలు అందజేసిన విషయం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో గత పది రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ సైతం బోయిన్ పల్లి మార్కెట్ లో ఎం జరుగుతుందో మార్కెట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అది గడిచి వారం గడవకముందే “విజిలెన్స్ అధికారులు” బోయిన్ పల్లి మార్కెట్ యార్డ్ లో గత శనివారం ఉదయం 9:30 గంటల నుంచి పలు షాపులో తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో మార్కెట్ కి చెందిన లైసెన్స్ దారులను వివిధ కోణాల్లో విచారణ చేపట్టారు. యార్డ్ లో సంబంధం లేని పలువురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. మరో విషయం ఏమిటంటే మార్కెట్ సిబ్బందే కమీషన్ ఏజెంట్లకు “యార్డ్ లో విజిలెన్స్ అధికారులు” ఉన్నారని వర్తమానం పంపి ఎం తెలియని వ్యక్తులుగా అధికారులతో కలిసి మార్కెట్ లో తిరిగిన “బి క్లాస్,సీ: క్లాస్ సూపర్వైజర్లు.

### - ”విజిలెన్స్ అధికారుల టార్గెట్ మిస్ ఫైర్”కి కారణం

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ పై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్ అయిన బోయిన్ పల్లి మార్కెట్ లో ఎం జరుగుతుందో తెలుసుకుందామని రంగంలోకి దిగిన “విజిలెన్స్ అధికారులు”. మూడు రోజుల క్రితం బోయిన్ పల్లి మార్కెట్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన అధికారులు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో మార్కెటింగ్ డిపార్ట్మెంట్ అధికారులు జారీ చేసిన లైసెన్స్ 175.”వీరిలో అసలు నకిలీ ఎవరని కని పెట్టడానికి అధికారులు రంగంలోకి దిగారు. ముఖ్యంగా అన్నదాతలను మోసం చేస్తున్న వారేవరు అంటూ ఆర తీశారు. ఉన్న “175”దుకాణాల్లో కొన్ని షాపుల్లో మేమే యాజమానులమంటూ సంబంధం లేని వ్యక్తులు షాప్ పేరుతో కార్డులు ముద్రించుకుని రైతులను మోసం చేస్తున్న తీరును బట్టబయలు చేశారు.సీని ఫక్కీలో విజిలెన్స్ అధికారులు మార్కెట్ లో ఉన్న పలు దుకాణాల వద్దకు వెళ్లి మేము అన్నదాతలము మా సరుకు విక్రయించాలనుకుంటున్నామని మీరు షాపు యజమాని అయితే వీ వివరాలతో కూడిన కార్డు ఉంటే ఇవ్వండి అంటూ ఆర తీస్తున్న సమయంలో అడ్డంగా దొరికిపోయిన “లవంగాలు” ఇలా ఆరు గంటల పాటు మార్కెట్ యార్డ్ లో అనుమానం ఉన్న చోట తనిఖీలు చేస్తూ వారిని అదుపులోకి తీసుకున్న విజిలెన్స్ అధికారులు. అయితే ఇక్కడ మరో విషయం ఏమిటంటే అసలు విజిలెన్స్ అధికారులు యార్డ్ కి చేరుకున్న విషయం కేవలం బోయిన్ పల్లి మార్కెట్ యార్డ్ ఇంచార్జ్ గ్రేడ్ టూ అధికారి జె.సత్యనారాయణకి మాత్రమే తెలుసు!కానీ మార్కెట్ సూపర్వైజర్లు, డిఇవోలు, సిబ్బంది సైతం సమాచారం తెలుసుకున్న తర్వాత వారి ఏరియాకు చెందిన కమీషన్ ఏజెంట్లకు వర్తమానం పంపి,వారిని జాగ్రత్త పరిచిన ఇంటి దొంగలదే ఈ పాపం. “విజిలెన్స్ అధికారులకు” విషయం తెలియక, వలలో చాపలు ఫుల్ గా పడుతాయ్ అనుకున్న ఆలోచన తల కిందులైంది. దీనికి కారణం మార్కెట్లో ఇద్దరు వ్యక్తులు(సూపర్వైజర్లు)కీలక భూమిక పోషించారు. ముఖ్యంగా ఇక్కడ చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ కార్యదర్శి చంద్రారెడ్డి (ఆర్సీపి)ని సైతం వదలని విజిలెన్స్ అధికారులు. ఆయన దుకాణంలో “రైతుకు కమీషన్ ఏ మాత్రం చెల్లిస్తున్నారు, ఎన్ని కాంటాలు ఉన్నాయి, అలాగే మీ వద్ద”తూనికల కొలతల శాఖ”కు చెందిన పత్రాలు ఏమైనా ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. మరో విషయం ఏమిటంటే అసలు దాడుల గుట్టు రట్టు చేయక పోతే నూటికి ముప్పై ఐదు శాతం విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో అడ్డంగా దొరికిపోయేవారని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నారు. అసలు అధికారులు ఈ తనిఖీలు రెండు నెలలకి ఒకసారి నిర్వహిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. అలాగే బోయిన్ పల్లి మార్కెట్ లో విధులు నిర్వహిస్తున్న అధికారులు ఎవరికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారో కూడా బయట పడుతుందన్నారు. అలాగే అనధికారికంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్న వ్యక్తులను విజిలెన్స్ అధికారులు ఎం చేస్తారో చూడాలి,ఒక వేళ ఏ షాపు వద్ద అదుపులోకి తీసుకున్నారో ఆ లైసెన్స్ దారుని లైసెన్స్ రద్దు చేస్తారా లేక మొదటి తప్పుగా క్షమిస్తారా,లేక షోకాజ్ నోటీసులతో సరి పెడుతారా, ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే!



### - మార్కెటింగ్ డిపార్ట్మెంట్ జారీ చేసినవి చారాణ, మోత మోగిస్తోంది భారాణ

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో అసలు,నకిలీ కని పెట్టడం తలకు మించిన భారంగా మారిందని అధికారుల్లో గుసగుసలు తాడు బొంగరం
లేని వాళ్ల పెత్తనమే పై చెయ్యి. (షాపు యజమాని పేరు మారకుండా పార్టనర్ పేరుతో అరంగేట్రం చేసి సమస్యలకు కేంద్ర బిందువు అవుతున్న వారు కోకొల్లలు) మార్కెట్ లో సంబంధం లేని వ్యక్తులు లక్షలు వెనుకేసుకోవడం పరిపాటుగ మారిపోయింది.వీళ్లకి ఎటు వంటి అధికారం లేకపోయినా మార్కెట్లో మాత్రం అన్ని పనులు వీళ్ళతోనే సర్దుమణుగుతున్నాయి. ఉత్సవ విగ్రహాలు లాగా మార్కెట్ అధికారులు కార్యాలయానికి పరిమితం అవ్వడంతో వీరి ఆటలు అంతా ఇంతా కాదు ఆడిందే ఆట పాడిందే పాటగ మారిపోయింది పరిస్థితి.మరో విషయం ఏమిటంటే “మార్కెట్ ఉప ప్రజా సమాచార అధికారి (యార్డ్ ఇంచార్జ్) సేవలు ఆశ్చర్యంతో కూడిన వ్యవహారాలు. అసలు మార్కెట్ యార్డ్ విషయం మొత్తం ఉప ప్రజా సమాచార అధికారి వద్ద ఉండాలి. కానీ మార్కెట్లో జరుగుతున్న అవినీతి పై కనీసం ఇసుకంత అనుభవం లేదు . అందుకే నేమో “లవంగాల ఆగడాలు” రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. అసలు మార్కెట్ అధికారులు, సిబ్బంది విధులు ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సేవలు అందిస్తున్నారు. ఆ సమయంలో అధికారులు కార్యాలయానికి పరిమితం కావడంతో,యార్డ్ లో సంబంధం లేని వ్యక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. వీటిని నిర్మూలించాలంటే కేవలం ఆఫీస్లో ఉండడం కాదు! యార్డ్ లో తిరుగుతేనే కద వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. అన్నదాతలు, రాజకీయనాయకులు, విజిలెన్స్ అధికారులు తదితరులు మార్కెట్ కి వస్తేనే మేము మీతో అంటూ వారితో కన్పిస్తారు. ఉదాహరణకు మూడు రోజుల క్రితం జరిగిన “విజిలెన్స్ అధికారుల తనిఖీలే” ఓ నిదర్శనం. ఇప్పటికైనా మార్కెట్ సెక్రటరీ, మార్కెటింగ్ డిపార్ట్మెంట్ అధికారులు చొరవ తీసుకుంటే గానీ సమస్య పరిష్కారం కాదని మార్కెట్ వర్గాలు భావిస్తున్నారు.

# విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం అధ్యక్షులు భిక్షపతి కుమార్తె వివాహానికి చెల్లోజు రాజు హాజరు - శుభాకాంక్షలు

**- విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం ఐక్యత మరింత బలపడాలి**

**- విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు : బ్రహ్మశ్రీ చెల్లోజు రాజు**



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ ఐక్య సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ ఎర్రోజు బిక్షపతి -- కృష్ణవేణి దంపతుల ఏకైక కుమార్తె భార్గవి వివాహం సంతోష్ చారితో అంగరంగ వైభవంగా హన్మకొండలో ఆదివారం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ ఐక్య సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ చెల్లోజు రాజు, తెలంగాణ రాష్ట్ర తొలి సభాపతి సిరికొండ మధుసూదనాచారి, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ బ్రహ్మశ్రీ కుందారం గణేష్ చారి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ చెల్లోజు రాజు



మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం మరింత బలపడాలని అన్నారు. ఇలాంటి శుభకార్యాలు సమాజ బంధాలను మరింత దగ్గర చేస్తాయని పేర్కొంటూ భార్గవి-- సంతోష్ చారి దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ దిగ్గోజు నరసింహ చారి, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ చందనం గోపన్న, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బ్రహ్మశ్రీ ఆనంతోజు బ్రహ్మచారి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా బీసీ సంఘం నాయకులు ఉరుమళ్ళ విశ్వం, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ బీమోజు సురేందర్, రాష్ట్ర ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ నౌండ్ల సంతోష్ చారి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మశ్రీ పాలికోజు నరసింహ చారి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ భాష వేణి రమేష్ చారి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బ్రహ్మశ్రీ నాంపల్లి సోమాచారి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ శృంగారపు వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ కురుమిళ్ళ రమేష్ చారి, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ మట్టల రమేష్, కరీంనగర్ మండల అధ్యక్షుల ఫోరం నాయకులు బ్రహ్మశ్రీ మయోజుల వెంకటేశ్వర్లు, గోగులకొండ సత్యనారాయణ, గొల్లపల్లి సదాచారి,రాళ్లబండి వైష్ణమాచారి, వరంగల్ గద్దర్ పూసల శ్రీనివాస్ పాల్గొన్నారు.అలాగే రాష్ట్రంలోని వివిధ మండలాధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ రాజకీయ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు ఆశీస్సులు అందించారు.

# పట్టుదల,కృషితోనే సివిల్ సర్వీస్ విజయం

**- భాజపా మండలాధ్యక్షులు : ఎడపల్లి పర్శరాం**

**- సివిల్ సర్వీసుల్లో తెలంగాణ అభ్యర్థుల విజయంపై పర్శరాం హర్షం - అభినందనలు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) భారత సివిల్ సర్వీసుల–2025 తుది ఫలితాల్లో విజయం సాధించిన తెలంగాణ అభ్యర్థులకు బోయినిపల్లి మండల బీజేపీ అధ్యక్షులు ఎడపల్లి పర్శరాం హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.క్రమశిక్షణ, పట్టుదలతో చేసిన కృషి ఫలితమే ఈ విజయం అని పేర్కొన్నారు.సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన యువత కూడా కష్టపడి చదివి సివిల్ సర్వీసుల్లో రాణించవచ్చని ఈ ఫలితాలు నిరూపించాయని అన్నారు. బోయినిపల్లి మండల యువత కూడా ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని కష్టపడి చదివి భవిష్యత్తులో సివిల్ సర్వీసుల్లో స్థానం సంపాదించాలని ఆకాంక్షించారు.

# మహిళల భద్రతపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి

**- 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేయాలి**

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు : కడారి రాములు**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి 116వ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ మహిళలకు సమాన హక్కులు, పనిగంటల తగ్గింపు, లింగ సమానత్వం కోసం 1911 మార్చి 8న న్యూయార్క్ నగరంలో మొదటిసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. నేటి సమాజంలో మహిళలు, చిన్నపిల్లలపై లైంగిక దాడులు, అణిచివేత, వేధింపులు లేకుండా భద్రత కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా రూ.4016 ఆసరా పెన్షన్, వడ్డీలేని రుణాలు మహిళలకు అందించాలని, అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీ ఇచ్చిన 33 శాతం మహిళా రిజర్వేషన్‌ను తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు అన్ని రంగాల్లో స్వయం ప్రతిపత్తితో ముందుకు సాగేందుకు అనుకూల వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు కె.వి. అనసూర్య, ఊరేగి సుశీల, శీలం కొమురవ్వ, కనపర్తి పద్మతో పాటు ఇతర మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఒక మహిళను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధిని సాధిస్తుంది.

**మాజీ ఎంపిపి ఆరెల్లి దేవక్క.**



మంథని ( ప్రశ్న న్యూస్)నేటి సమాజంలో మహిళలు చదువు, ఉద్యోగం, రాజకీయాలు, క్రీడలు అన్నింటిలోనూ ముందంజలో ఉన్నారు. గ్రామ పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు మహిళలు నాయకత్వం వహిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి గొప్ప బలం.మహిళ సాధికారత అంటే కేవలం ఒక నినాదం కాదు... అది ఒక సామాజిక విప్లవం. ప్రతి మహిళకు గౌరవం, సమాన హక్కులు, అవకాశాలు కల్పించడం మన అందరి బాధ్యత.మహిళను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధి సాధిస్తుంది. మహిళలు ముందుకు వస్తే కుటుంబం ముందుకు వస్తుంది... కుటుంబం ముందుకు వస్తే దేశం ముందుకు సాగుతుంది.అందుకే మనందరం మహిళల గౌరవాన్ని కాపాడుతూ, వారి అభివృద్ధికి తోడ్పడాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్కకొమురయ్యగౌడ్ మండలంలోని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆమె పత్రిక ప్రకటన విడుదల చేశారు. మహిళలందరూ సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని రాజకీయాల్లోకి సైతం రావాలని పిలుపునిచ్చారు. ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అన్నట్టుగా మహిళలు అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించినప్పుడే మన రాష్ట్రం, మన దేశం అభివృద్ధి చెందుతాయని అన్నారు. మన రాజ్యాంగం మహిళలకు కల్పించిన హక్కులను సమర్థవంతంగా ఉపయోగించుకుని అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని ఆకాంక్షించారు. తెలంగాణలో స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలులో ఉండటం వల్ల మహిళల ప్రాతినిధ్యం గణనీయంగా పెరిగిన తరుణంలో అదే ఉత్సాహంతో మరిన్ని అవకాశాలు చేజిక్కించుకోవాలని మహిళలకు సూచించారు

# మహిళల సేవలు సమాజానికి అమూల్యం

**-భాజపా పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్**

**- భాజపా ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**



వేములవాడ (ప్రశ్న న్యూస్) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో మహిళామూర్తులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందని, భారతమాత, గోమాత, గంగా మాతలుగా మహిళలను గౌరవించే సంప్రదాయం సనాతన ధర్మంలో ఉందన్నారు.అనంతరంపట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ మహిళలు లేనిదే ప్రపంచం ఉండదని, భూమాతలా సహనంతో కుటుంబాన్ని ముందుకు నడిపే మహిళలను ఒక్కరోజే కాక ప్రతిరోజూ గౌరవించాలని పేర్కొన్నారు.మహిళల సేవలు సమాజానికి అమూల్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ మామిండ్ల అమర్ల లక్ష్మీరాజం, చిన్న ముత్యం, వంగల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, నాయకులు సంటి అంజిబాబు, రేగుల మల్లిఖార్జున్, డాక్టర్ వెంకన్న, బిల్ల కృష్ణ శంకర్, జవాజి శేఖర్, సగ్గు రాహుల్, బుర్ర మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించడంలో కృషి

# విజ్ఞాన కేంద్రం ప్రథమ స్థానంలో ఉంది

**భారత హోం వ్యవహారాల సహాయ మంత్రి,బండి సంజయ్ కుమార్**

**మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) ఆదివారం కౌడిపల్లి మండలం కృషి విజ్ఞాన కేంద్రం-మెదక్ (తునికి) నందు ఆహార ప్రాసెసింగ్ ల్యాబ్,రైతు వసతి గృహం, ప్రారంభోత్సవ కార్యక్రమంలో
మెదక్ ఎంపీ రఘునందన్ రావు,భారత వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్,ణూ=జు కార్యదర్శి డాక్టర్ మంగీలాల్ జాట్ ,అఖిల భారతీయ కార్యకారని సదస్య భాగయ్య, ఇతర ప్రముఖులు ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసిభారత హోం వ్యవహారాల సహాయ మంత్రి,బండి సంజయ్ పాల్గొన్నారు. ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జీవ నియంత్రణ ప్రయోగశాలను పరిశీలించారు. అనంతరం ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్ ను శిలాఫలకం ఆవిష్కరించి, ప్రారంభించారు ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్ లో పరికరాల పనితీరు ల్యాబ్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు తదుపరి కృషి విజ్ఞాన కేంద్రంలో సేంద్రీయ వ్యవసాయం చేస్తున్న వివిధ పంటలను, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ఎగ్జిబిషన్లను పరిశీలించారు. అనంతరం మొక్క నాటారు. కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో భారత హోం వ్యవహారాల సహాయ మంత్రి,బండి సంజయ్ కుమార్ మాట్లాడారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.సేంద్రీయ వ్యవసాయ రంగంలో రైతులను తయారు చేయడం ఏకలవ్య ఫౌండేషన్ ముందు చూపుతో వ్యవహరిస్తుందని అన్నారు.కేవీకె లో రైతులకువసతిగృహం కట్టడం మంచి ఆలోచన అని.. ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం అద్భుతం అని పేర్కొన్నారు 200 గ్రామాల ప్రజలు ఏడుగురు సైంటిస్టులు ఇక్కడ పనిచేయడం మామూలు విషయం కాదని వెల్లడించారు.రైతులకు ఏ కష్టమైనా ఏ ఇబ్బందున్న వారి సమస్యల పరిష్కారం కోసం కేవీకే ముందుకు వస్తుందన్నారు.రైతుకు వ్యవసాయానికి అనుబంధం కృషి విజ్ఞాన కేంద్రం పనిచేస్తుందని చెప్పారు.మంచి విద్యార్థులను తయారు చేస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం కృషి విజ్ఞాన కేంద్రం కృషి చేస్తుంది అని అన్నారు..తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించాలని ఆలోచనతో ముందు చూపుతో వ్యవహరిస్తుందన్నారు.రైతు కూలీల కొరతను తీర్చడానికిడ్రోన్ ల ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటుందన్నారు.రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుందని చెప్పారు.దేశవ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మొగ్గ చూపాలని ఈ సందర్భంగా వెల్లడించారు.రైతు ఆదాయాన్ని రెట్టింపు చేసే మోడీ కళా నెరవేరుతుంది అని అన్నారు.ఈ దేశా సనాతక ధర్మాన్ని కాపాడుకుంటున్నటే మన ఆరోగ్యాన్ని మన వ్యవసాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.దలారి వ్యవస్థ పోవాలనే ఉద్దేశం తో 7,000



కోట్ల రూపాయలతో 10,000 (ఫ్రీూ) తయారు చేశారని చెప్పారు.రైతే రాజుగా తయారు కావాలి అనే ఉద్దేశంతోనరేంద్ర మోది రైతులను ఒక వేదిక మీద తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నారని వెల్లడించారు.రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది.నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటుంది అన్నారు.బడ్జెట్ లో వ్యవసాయనికి దాని అనుబంధ రంగాలకు అదనంగా 5% కేటాయించిందని వెల్లడించారు.కిసాన్ సమ్మాన్ నిది,భూసార పరీక్షలు. కిసాన్ క్రెడిట్ కార్డులు రైతు సంక్షేమం కోసం కేంద్రం ఇస్తోందన్నారు.కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు ఇస్తుందని కేవలం పావలా వడ్డీ కడితే సరిపోతుందని చెప్పారు.అనేక విషయాల్లో కేంద్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉండే ప్రయత్నం చేస్తుందన్నారు. కెవికె, ఏకలవ్య ఫౌండేషన్ సంస్థలని రైతులకు అందుబాటులో ఉంటూ కొత్త కొత్త ఆలోచన కల్పిస్తున్నాయని సైంటిస్టులను తీసుకువచ్చి రైతులను శాస్త్రవేత్తలుగా తయారుచేసే ప్రయత్నం చేస్తుందన్నారు సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ లు వచ్చి వ్యవసాయం చేసే విధంగా మన సంస్థలు ప్రయత్నం చేస్తున్నాయి
అని చెప్పారు.

### మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ

అందరికీ మెతుకులు పెట్టిన జిల్లా మెతుకు సీమ. అని అన్నారుకృషి విజ్ఞాన కేంద్రం ఆర్గానిక్ వైపు పరిగెడుతున్నారు ప్రజా ప్రయోజనాల కోసం పనిచేసే సంస్థ కెవి.కె అన్నారు రైతులు ఏ రకమైన పంటలు పండిస్తే భవిష్యత్తు బాగుంటుందో కెవికెల ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు. రసాయన అవసరం లేకుండా సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను మళ్లించే ప్రయత్నం చేస్తుందని, రైతన్నలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచినా సంస్థ కేవీకే. అని కొనియాడారు. ప్రకృతిని విధ్వంసం చేసి జీవవైవిధ్యాన్ని దెబ్బతీసి ఇంకేదో సాధిస్తాం అనుకుంటే పొరపాటే. అని అన్నారు.ప్రతి ఒక కుటుంబంలో ఒకరు క్యాన్సర్ బారిన పడుతున్నారు.ప్రతి ఒక్క సమావేశంలో ప్లాస్టిక్ నిషేధం చేద్దామని ముక్తకంఠంగా చెబుతున్నామని , ప్లాస్టిక్ను పూర్తిగా నిషేధించడానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు నిత్య జీవితంలో ప్లాస్టిక్ భాగం అవుతుంది ప్లాస్టిక్. దైనందిన జీవితంలో వాడమని . అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రోజు మా ఇంట్లోకి ప్లాస్టిక్ రానివ్వమనిమహిళలు ప్రమాణం చేయాలన్నారు. ఇంటి మీద ఉన్న దాబాలలో ఇంటి ముందు ఉన్న పెరటి లో మొక్కలు నాటుకోవాలని ఇండ్లపై సోలార్ ప్లేట్లు పెట్టుకొని విద్యుత్తు ఉపయోగించుకోవాలన్నారు. ఇరాన్ యుద్ధం వలన గ్యాస్ సీలిండర్ ధర పెరిగిందని,మన



ఇంటి దగ్గర బయో గ్యాస్ ను ఉత్పత్తి చేసుకోవాలన్నారు.ఎలాంటి యుద్ధాలు వచ్చినా గ్యాస్ కోసం ఆందోళనా చెందాలిసినా అవసరం ఉండదన్నారు. ఎలక్ట్రిక్ సిఎన్ శ్రీజి వాహనాలు వాడటం వల్ల చమూర్ నిల్వలు లేవని భయపడాల్సిన అవసరం ఉండదని చెప్పారు.ప్రతి రైతు తానే తనకు అవసరమైన పెరటిలో పశువుల పెంపకంతో పాటు కూరగాయల సాగు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరు సేంద్రవైపు అడుగులేస్తూ దేశాన్ని సేంద్రియ వైపు నడిపించాలి. సేంద్రియ వ్యవసాయం వైపు నడిపిస్తున్న కృషి విజ్ఞాన కేంద్రానికిధన్యవాదాలు తెలిపారు.డాక్టర్ మంగీలాల్ జాట్ సెక్రెటరీ డి ఏ ఆర్ ఈ మాట్లాడుతూ వికసిత్ భారత్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందని, ఆ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందన్నారు వ్యవసాయ రంగంలో మరింత సాంకేతికత గ్రామాలకు అందాలని చెప్పారు. వికసిత్ భారత్ వెలిగిపోతుందన్నారు.అఖిల భారతీయ కార్యకరణి సదస్య( తీంం) భాగయ్య.. మాట్లాడుతూ రాజకీయాలు పక్కన పెట్టి మన గ్రామాలు అభివృద్ధి చేయాలన్నారు.అందరం కలిసికట్టుగా సమన్వయంతో పని చేయాలని చెప్పారు..ఈ ల్యాబ్ కోసంగ్ఘు కంపిని సహాయం చేసిందని వెల్లడించారు. రైతులు రెండో పంట వరి వేయకూడదు వరి వేస్తే కష్ట పడలిసిన అవసరం లేదని రైతులు ఆలోచన భిన్నంగా ఉందన్నారు.రెండో పంట నుండి రైతులు మారాలని నేటి దైనందిక జీవితంలో పసుపు, కారం తో పాటు ప్రతిది కల్తీ .. ఉందన్నారు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గుచూపితే మన ఆరోగ్యాలు ఎంతో బాగుపడతాయన్నారు.ఉగాది నుండి భూమి సుపోషణ అనే కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో దేవాలయం వద్ద చేయాలన్నారు.ఆవు పెడతో ఆవు మూత్రం తో భూమి ని కాపాడాలని చెప్పారు. పశువుల ఎరువు,ఆవు మూత్రం ద్వారా డబ్బు వస్తుందని అన్నారు.అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కృషి విజ్ఞాన కేంద్రం పనిచేస్తుందని తునికి కేంద్రంగా కృషి విజ్ఞాన కేంద్రం ఉండటం మన అదృష్టం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 16 కృషి విజ్ఞాన కేంద్రాలు ఉంటే ఒక కృషి విజ్ఞాన కేంద్రం మనం మెదక్ జిల్లాలో ఉందన్నారు. అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం గొప్పతనాన్ని కొని ఆడారు చివరిగా జీవ నియంత్రణ ప్రయోగశాల పుస్తకావిష్కరణ నిర్వహించిన అనంతరం ముఖ్య అతిథులను శాలువాలు మెమొంటోలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,. శ్రీ. దేవ్ కుమార్ కుమార్, డీఏవో, మెదక్. కౌడిపల్లి మండల వ్యవసాయ అధికారి స్వప్న, టాటా కెమికల్స్, ముంబైరాజీవ్ రత్న, ప్రిన్సిపల్ సైంటిస్ట్, ూూూ=×–ః హైదరాబాద్. డాక్టర్ భాస్కరన్, సైంటిస్ట్, అటారీ–ఎక్స్ హైదరాబాద్ ప్రిన్సిపల్. డాక్టర్ ఏఆర్ రెడ్డి, జు+ఒఖీ డైరెక్టర్లుడాక్టర్ సి. మల్లా రెడ్డి ,రమేష్ గోరంట్ల జీ,డైరెక్టర్,చిట్టిబాలసుబ్రమణ్యం,ఎ.ఓంకార్ యాదవ్, కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్టులు , ప్రజా ప్రతినిధులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళ సమైక్య భవనానికి భూమి పూజ చేసిన డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిర మహిళా సమాఖ్య భవనం భూమి పూజ నిర్వహించి మహిళామణులకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి ,ప్రముఖ సంఘ సేవా అవార్డు గ్రహీత గంగాధర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడబిడ్డలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలన్న సంకల్పంతో ప్రజా ప్రభుత్వం తొలి గ్యారెంటీగా మహాలక్ష్మి పథకం అమలు చేసినట్టు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని ఐదేళ్ల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తితో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మహిళా ప్రయాణికులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా శక్తికి గుర్తింపుగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వంటి పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్,శివ ప్రసాద్ గౌడ్, శ్రీశైలం యాదవ్, వెంకటేష్,నాయకులు, మహిళా సంఘం నాయకురాలు, ప్రజలు తదితరులు పాల్గొనారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రామ సర్పంచ్ స్వప్న ఉశయ్య



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) నూతన వధూవరులను ఆశీర్వదించిన కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ సాదుల స్వప్న ఊశయ్య కిష్టాపూర్ గ్రామానికి చెందిన టం టం సురేందర్ కళావతి దంపతుల ప్రథమ పుత్రిక వివాహం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగింది మరియు సాదుల సత్యనారాయణ స్వరూప కనిష్ట పుత్రిక వివాహానికి ముఖ్య అతిథులుగా పాల్గొని దంపతులను నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో మీ పండంటి కాపురం హాయిగా జీవించాలని మనసారా దంపతులను దీవించిన కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ సాదుల స్వప్న ఊశయ్య ఈ వివాహ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎంచర్ల శేఖర్ యాదవ్ భాగ్యలక్ష్మి బిజెపి నాయకులు ఎంబరి శేఖర్ యాదవ్, నాగుల గారి దుర్గా గౌడ్, కాశమ్మ సాయిరాజ్, చందపురం శేఖర్ యాదవ్, సాదుల ప్రసాద్ కిష్టాపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మూగ మహిళను వేధించిన వ్యక్తి.. గుండు చేయించి ఊరేగింపు

పాట్నా: మూగ మహిళను లైంగికంగా వేధించిన వ్యక్తిని గ్రామస్తులు శిక్షించారు. అతడికి గుండు చేయించి ఊరేగించారు. అలాగే రూ.5,001 జరిమానా కూడా విధించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. (ఎఱశ్రీశ్రీఖస్త్రవతీం ంష్ట్రుజవ ఝఅ'ం ష్ట్రముః) బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఔరై గ్రామానికి చెందిన మూగ మహిళను ఒక వ్యక్తి లైంగికంగా వేధించాడు.కాగా, ఈ విషయం తెలుసుకున్న మహిళ కుటుంబం గ్రామ పెద్దలకు ఫిర్యాదు చేసింది.

దీంతో గ్రామస్తులు సమావేశం నిర్వహించారు. ఆ వ్యక్తికి బహిరంగ శిక్ష విధించారు. గుండు చేయించి గ్రామంలో ఊరేగించారు. అలాగే అతడికి రూ.5,001 జరిమానా కూడా విధించారు. మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఇది పోలీసుల దృష్టికి వెళ్లింది. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.



# ఆమెకు బాసట ఏదీ.?

**- నేడు ప్రపంచ మహిళా దినోత్సవం - ఆందోళన కలిగిస్తున్న లైంగిక వేధింపులు**
**- పెరుగుతున్న సైబర్ నేరాలు, భ్రూణ హత్యలు - తరుగుతున్న మహిళా జనాభా**
**- స్వావలంభన.. సాధికారిత దిశగా.. మహిళా లోకం**

**స్వావలంభన... సాధికారిత దిశగా... మహిళలు అడుగులు వేస్తున్నా... మరోవైపు పురుషాధిపత్య సమాజం అణగదొక్కేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తూనే ఉంది. పురపాలక సంస్థల రిజర్వేషన్ ద్వారా గానీ, చట్టసభల్లో ఎన్నికైన మహిళా ప్రజాప్రతినిధులపై అధిక శాతం పురుషాధిపత్యమే కనిపిస్తోంది. మహిళలు విద్యావంతులై అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ నిర్భయ ఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరం. మరోవైపు భ్రూణహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. దీంతో మహిళల జనాభా తగ్గుతూ వస్తోంది. వివిధ రంగాలలో మహిళలు చైతన్యంతో కదం తొక్కుతున్నారు. స్వాలంబన, సాధికారిత ఎవరో వస్తారని ఎదురుచూడకుండా తమ భుజస్కంధాలపై భారంలా మోస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తు సమస్యల చట్రం నుంచి అభివృద్ధి చెందడానికి మహిళలు కృషిచేస్తున్నారు. నేటి సమాజంలో మహిళల స్థానం పెరిగినా, విద్యావంతులై అన్ని రంగాలలో ఉన్నత స్థితికి ఎదిగినప్పటికీ నిర్బయ సంఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో మహిళపై ముపేటదాడి జరుగుతుంది. సైబర్ నేరాలు శృతిమించుతున్నాయి. నేటికి బాలికలు, స్త్రీలు, వృద్ధులు అన్నతేడా లేకుండా జరుగుతున్న అత్యాచారాలను చూస్తుంటే సమాజంలోని వికృత సంఘటనలు ఏ రీతిలో ఉన్నాయో అర్థమవుతోంది.**












**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** అకాశంలో సగభాగం అంటూ ఊదరకొడుతూ కుర్చీలాటలు ఆడించడానికి, బహుమతులు ఇవ్వాడానికే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారే తప్ప వారికి సముచిత స్థానం కల్పించే విషయంలో పురుషాధిపత్య సమాజం మహిళల ప్రగతిని నేటికి అడ్డుకొంటునే ఉంది. మహిళల సామాజిక, ఆర్థిక స్థితిగతులు, వారిపై సాగుతున్న హింస, దౌర్జన్యకర సంఘటనలు, పిండరూపంలో ఉన్నప్పటి నుంచి వివక్ష భర్త, అత్త, మామల నిర్ణయాత్మక పెత్తనం నేటికి సాగుతునే ఉన్నాయి. మానవుల ఆలోచన రీతుల్లో మార్పు తీసుకురావాల్సిందే తప్ప, కఠినమైన చట్టలెన్నైనా మృగాళ్ల కఠిన్యం ముందు చెల్లకుండా పోతున్నాయి. దేశంలో మహిళల పట్ల చిన్న చూపు రోజురోజుకు పెరుగుతున్నదనే దానికి నిదర్శనం దేశంలో ప్రతి 1,000 మంది పురుషులకు 943 మంది మహిళలు మాత్రమే ఉన్నారు. దేశంలో గడిచిన మూడు దశాబ్దాలలో కోటి 25 లక్షల మంది ఆడపిల్లలు భ్రూణ హత్యలకు గురయ్యారు. మహిళలపై జరుగుతున్న హింస, వివక్షత రూపుమాపాలని, ఇది సామాజిక సమస్యగా భావించాలని దశాబ్దాలుగా మహిళలు, మహిళా సంఘాలు పోరాటాలు చేస్తున్నాయి.

### కుటుంబ యజమానికి ధీటుగా శ్రమ పడుతున్న మహిళలు..

కుటుంబ యజమానితో పాటు సమానంగా ఆదాయం సమకూరేందుకు నిద్ర లేచింది మొదలు పొదుగూకే వరకు శ్రమ పడుతున్న నేటి మహిళలు అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారు. మహిళాభ్యుదయం, మహిళా చైతన్యం కావాలంటూ, రావాలంటూ వేదికలపై ఊకదంపుడు ఉపన్యాసాలు వారి కష్టాలు, కన్నీళ్ళను అపడం లేదు. మహిళలు అనేక రంగాలలో తమ వంతు పాత్ర నిర్వహిస్తూ అభ్యుదయబాటలో పయనిస్తున్నారు. కాని వారి కష్టాన్ని దురవ్యసనాలకు బానిసైన మగవాడు దోచుకుంటున్నారు. అన్ని రంగాల్లో పురుషులతో పాటు మహిళలు సమానంగా పనిచేస్తూ కుటుంబాలను ప్రత్యక్షంగా నిలబెట్టుకుంటున్నారు. ఒకవైపు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూనే మరోవైపు వివిధ రంగాలలో తమదైన పాత్ర నిర్వహిస్తున్నారు. యువత పెడదోవపట్టడానికి ప్రధాన కారణం పెంపక లోపం. పాలకులు బాధ్యతారాహిత్యమనేది విస్మరించరాదు. మగపిల్లవాడైనా, ఆడపిలైనా చిన్ననాటి నుంచి నైతిక విలువలు, మన సంస్కృతి, సంప్రదాయాలు, మన కుటుంబానికి మనం ఇచ్చే విలువలను తెలియచేయాలి. మంచి మార్గంలో నడిచే విధంగా విలువలతో కూడిన జీవితాన్ని గురించి తెలియజేసినట్లయితే కొంత మేరకు అసమానతలు తొలిగే అవకాశం ఉందని చెబుతున్నారు. మరోవైపు మహిళాభివృద్ధికి అనేక బాటలు వేస్తున్నామని ప్రభుత్వాలు ప్రగాల్భాలు పలుకుతున్నయెగాని ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదు. స్థానిక సంస్థలలో 50 శాతం రిజర్వేషన్ను కల్పించామని రాజకీయ పక్షాలు చెబుతున్నా వాస్తవంగా అందుకు భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. నూటికి 80 శాతం మంది పేరుకు మాత్రం చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచ్లు, జడ్పిటీసీలు, ఎంపీటీసీలుగా ఎన్నికైనా పెత్తనం మాత్రం వారి భర్తలుగానీ, కుమారులుగానీ చెలాయిస్తున్న సంఘటనలు కోకోల్లలుగా ఉన్నాయి. కొద్ది మంది స్వతంత్ర భావాలు కలిగిన కుటుంబ సభ్యుల సహకారంతో స్థానిక సంస్థలలో తమ వాణిని వినిపించగలుగుతున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పేరిట గొప్పలు ప్రకటించుకునే ఆర్భాటపు కార్యక్రమాలతో ప్రాభల్యం కోసం ఉవ్విళ్లూరే ఎవరైనా సరే మహిళల ఆర్థిక స్వాలంభన, రాజకీయ, సామాజిక సమానత్వ దిశగా నడిపించేందుకు తమ వంతు కృషి చేసిన నాడే ప్రపంచ మహిళా దినోత్సవం సార్ధకత ఏర్పడుతుంది.

## మహిళలు సమాజ అభివృద్ధికి
# ఆధారస్తంభాలు

- ఆనంతపల్లి గ్రామ ఉప సర్పంచ్, యువ ఫౌండేషన్ అధ్యక్షులు : గొడిశెల తిరుపతి గౌడ్
- మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని అనంతపల్లి గ్రామ ఉప సర్పంచ్, యువ ఫౌండేషన్ అధ్యక్షులు గొడిశెల తిరుపతి గౌడ్ ఆదివారంఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామ మహిళా వార్డు సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేసి, ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. కుటుంబం నుంచి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు ముందంజలో నిలుస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. మహిళలు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో మరింత ముందుకు సాగి దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల శక్తి, ప్రతిభ, త్యాగాలను గుర్తు చేసే ప్రత్యేకమైన రోజు అని అన్నారు. మహిళలు స్వయం శక్తితో ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని తిరుపతి గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగాధర కావ్య,ఎముండ్ల లాస్య,గట్టు భాగ్య,ఆరెపల్లి అంజలి,గోరెటి దీప, మాజీ వార్డు సభ్యులు గొడిశెల స్వప్న,పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రకృతి సంరక్షణలో ప్రతి ఒక్కరూ
# భాగస్వామ్యులు కావాలి

- సింగరి కేశవరెడ్డి - తిరుమల దంపతులు
- గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో మొక్కలు నాటిన దంపతులు



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, తడగొండ గ్రామంలో ఆదివారం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం నిర్వహించారు. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన ఈ కార్యక్రమంలో భాగంగా తమ పెళ్లిరోజు సందర్భంగా సింగరి కేశవరెడ్డి - తిరుమల దంపతులు మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను తెలియజేశారు. మున్నూరుకాపు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు సింగరి రమేష్ - రేణుక కూడా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. తమ పెళ్లిరోజును పురస్కరించుకుని గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్,వార్డు సభ్యులు బుర్ర రాజు, ఐలాపురం వెంకటరమణ, పొన్నం తిరుపతి, చేపూరి మహిపాల్, బొడ్డు రమేష్, మూదం శ్రీనివాస్, కట్ట లింగయ్య, చిందం తిరుపతి, సింగరి మధు, ముధం కమలాకర్, చిందం శేషి, విలాసాగర్ వెంకటేష్, శివ, బుర్ర కనకయ్య, సింగరి నరేష్, రాజు, మనోహర్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న
# గంట వెంకటరమణారెడ్డి




**మంథని ( ప్రశ్న న్యూస్)** రామగిరి మండలం సెంటినరీ కాలనీ లో రంజాన్ సందర్భంగా మసీదులో లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది మా రంజాన్ అంటేనే ముస్లింలకు ఒక పవిత్రమైన పండుగ ఈ పండగ సందర్భంగా చిన్నవారు పెద్దవారు అందరూ మజీద్ కి వెళ్లి ప్రార్థనలు చేస్తారు రంజాన్ ఉపవాసానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది కార్యక్రమంలో క్లబ్ పాస్ట్ చైర్మన్ ములుమూరు శ్రీనివాస్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి మజీద్ కమిటీ సభ్యులు ఎండి ముజీబ్ ఎండి జానీ రహీముద్దీన్ లైన్ డైరెక్టర్స్ సురేష్ సార్ ఆసం తిరుపతి సురేష్ రవి మధునయ్య ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# చర్చిలకు రూ. 1.95 కోట్లు మంజూరు పట్ల హర్షం

**- క్రిస్టియన్ మైనారిటీ నిధులు మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**
**- టీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్**

**మంథని( ప్రశ్నన్యూస్)** మంథని డివిజన్ లోని చర్చిల నిర్మాణానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రూ. 1.95 కోట్లు నిధులు మంజూరు చేయడం పట్ల తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గ కేంద్రంలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 50 లక్షలు మంజూరయ్యాయని, మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీ సీయోను చర్చి అదనపు గదుల కోసం రూ. 20 లక్షలు, ముత్యాలమ్మ వాడలోని హెబ్రోన్ చర్చ్ నిర్మాణానికి రూ. 20 లక్షలు, బేతేలు గాస్పల్ ప్రేయర్ మినిస్ట్రీస్ చర్చి నిర్మాణానికి రూ. 20 లక్షలు, సూరయ్యపల్లి లోని రోమన్ క్యాథలిక్ చర్చి వద్ద సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ. 20 లక్షలు, మంథని మండలంలోని అడవి సోమనపల్లి సీయోను చర్చి అదనపు గదులు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 10 లక్షలు, మల్లారం కావనేంట్ చర్చ్ అదనపు గదులకు రూ. 10 లక్షలు, దుబ్బపల్లి గ్రామంలోని సత్య శక్తి సువార్త మినిస్ట్రీస్ చర్చి నిర్మాణానికి రూ. 10 లక్షలు, ముత్తారం మండల కేంద్రంలోని కల్వరి క్రీస్తు ప్రార్ధన మందిరం కోసం రూ. 10 లక్షలు, ఖమ్మంపల్లి లోని జీసస్ పవర్ మినిస్ట్రీస్ చర్చ్ నిర్మాణానికి

రూ. 10 లక్షలు, రామగిరి మండలం రత్నాపూర్ బేగంపేట ఎక్స్ రోడ్ లో చర్చి నిర్మాణానికి రూ. 10 లక్షలు, కమాన్ పూర్ మండల కేంద్రంలోని శాలిము గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చి కమ్యూనిటీ హాల్ కోసం రూ.5 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని, మొత్తం మంథని డివిజన్ లో రూ. 1.95 కోట్లు క్రిస్టియన్ మైనారిటి సంక్షేమ శాఖ ద్వారా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు నిధులు మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



# టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

## - కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన మహిళా నాయకులు





**మంగళగిరి(ప్రశ్న న్యూస్)** టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ తెలుగు మహిళా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మహిళలకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తరుపున మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనితలు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వారు పిలుపునిచ్చారు. మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి యావత్ మహిళాలోకానికి అన్న ఎన్టీఆర్ తోబుట్టువుగా నిలిచారని తెలిపారు. మహిళల పేరిట ఇళ్ల స్థలాలు, పట్టాలు, రుణాలు ఇచ్చారన్నారు. మహిళా పోలీసు స్టేషన్లు, ఫ్యామిలీ కోర్టులు, మహిళా కోర్టులు తెలుగుదేశం హయాంలో ఏర్పాటు చేసినవే అని అన్నారు. కుటుంబం బాగుండాలంటే ఆ ఇంట్లోని స్త్రీ ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా పురోగతి చెందాలని భావించిన మన చంద్రన్న డ్వాక్రా సంఘాలను నెలకొల్పి కోటిమంది మహిళల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. దీపం- 2 పథకం ద్వారా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ఏడాదికి 3 సిలిండర్లను ఉచితంగా కూటమి ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందని చెప్పారు. మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ అంగన్వాడీ సెల్ అధ్యక్షురాలు గడ్డం లక్ష్మీ సామ్రాజ్యం, గుంటూరు పార్లమెంట్ టీడీపీ కార్యదర్శి తెనాలి మాణిక్యం, మంగళగిరి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరి, మంగళగిరి పట్టణ టీడీపీ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, మంగళగిరి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ, తాడేపల్లి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు అన్నే కుసుమ, తాడేపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కాటాబత్తుని నిర్మల, మంగళగిరి పట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఇండ్ల రజిని, మంగళగిరి మండల తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి, మంగళగిరి నియోజకవర్గ అంగన్వాడి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దివి లక్ష్మి, మహిళా నాయకులు, రావుల శిరీష, అన్నపూర్ణ, జయలక్ష్మి, అరుణ, రామలక్ష్మి, శ్రీకన్య, జయశ్రీ, శ్రీలక్ష్మి, నిలోఫర్, తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు

# ప్రతి ఇంటిని ఔషధ వనంగా తీర్చిదిద్దుకుందాం

## - జీవవైవిధ్య సంరక్షణ మనందరి బాధ్యత
## - ఏ పీ ఎ యు కాలనీ పార్కులో స్ఫూర్తిదాయకంగా ఔషధ మొక్కల సదస్సు









**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ లోని గడ్డిఅన్నారం అస్మాన్‌గఢ్ పరిధిలోని ఏ పీ ఎ యు కాలనీ పార్కులో ఆదివారం స్వాదిష్ట సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఔషధ మూలికల అవగాహన సదస్సు ఉచిత మొక్కల పంపిణీ నాటే కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఆయుర్వేద పరంపర మూలిక వైద్య మహాసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సింహాచలం లక్ష్మణస్వామి ఆల్ హెర్బల్ ట్రెడిషనల్ ప్రాక్టీషనర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి రఫియుద్దీన్ ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. అంతరించిపోతున్న అరుదైన ఔషధ మొక్కల పరిరక్షణ పర్యావరణ రక్షణ జీవవైవిధ్య సంరక్షణ కేవలం సంస్థల బాధ్యత మాత్రమే కాదని అది సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని సదస్సుకు హాజరైన వారంతా ముక్తకంఠంతో చాటారు. ఈ సందర్భంగా సింహాచలం లక్ష్మణస్వామి చేసిన ప్రసంగాన్ని సభికులు అత్యంత ఆసక్తిగా విన్నారు. నిత్యం మనం చూసే మొక్కల్లో దాగి ఉన్న అపారమైన వైద్య విజ్ఞానాన్ని తెలుసుకుని వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కాంక్రీట్ అరణ్యంగా మారిన నగరంలో స్థలాభావం ఉన్నప్పటికీ కనీసం బాల్కనీలలోనైనా కుండీలలో పెంచుకోవడానికి వీలున్న మొక్కల గురించి ప్రతి ఇంటిని ఒక చిన్న ఔషధ వనంగా ఎలా సులభంగా తీర్చిదిద్దుకోవచ్చో లక్ష్మణస్వామి సవివరంగా ఆచరణాత్మకంగా తెలియజేశారు. ప్రతి ఇంట్లో కనీసం పది ఔషధ మొక్కలు పెంచడం ద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని స్పష్టం చేశారు. ఉదయం పూట పార్కుల్లో వాకింగ్ చేసేవారికి స్వచ్ఛమైన ప్రాణవాయువుతో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేలా నగరంలోని ప్రతి పార్కులో ఔషధ మొక్కల కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు. సదస్సులో పాల్గొన్న వక్తలంతా సింహాచలం లక్ష్మణస్వామి రఫియుద్దీన్ చేస్తున్న నిస్వార్థ కృషిని కొనియాడారు. నగరంలోని ప్రతి పార్కును ఔషధ మొక్కల నిలయంగా మార్చడానికి వీరు భవిష్యత్తులో ఇలాంటి మేలుకొలుపు కార్యక్రమాలు మరింత విరివిగా చేపట్టాలని కోరారు. ముఖ్యంగా ఔషధ మొక్కలపై ప్రజల్లో అవగాహన కల్పించడం వాటి ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేయడం మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్న ఆయుర్వేద పరంపర మూలిక వైద్య మహాసంఘం సేవలను పలువురు ప్రత్యేకంగా ప్రశంసించారు. వక్తల సూచనలు అందరి స్పందన చూసిన స్వాదిష్ట సేవా సమితి అధ్యక్షులు ఎం విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ స్ఫూర్తితోనే అతి త్వరలో ఏ పీ ఎ యు కాలనీ పార్కును ఒక సంపూర్ణ ఔషధ మొక్కల పార్కుగా తీర్చిదిద్దబోతున్నట్లు ప్రకటించారు. సదస్సు అనంతరం పార్కులో ఆయుర్వేద పరంపర మూలిక నర్సరీని ప్రారంభించి ఎంతో ఉత్సాహంగా మొక్కలు నాటారు. ముఖ్యంగా మానవ ఆరోగ్యానికి పర్యావరణానికి మేలు చేసే సరస్వతి ఆకు పొడపత్రి సర్పగంధ అశ్వగంధ త్రిఫలాలైన ఉసిరి కరక మొక్కలతో పాటు మధుమేహాన్ని నియంత్రించే ఇన్సులిన్ ప్లాంట్ ఏకబిల్వం నల్ల పసుపు నల్ల వావిలి వంటి అత్యంత అరుదైన విలువైన మొక్కలను ఈ సందర్భంగా నాటారు.

సమాజానికి ఎంతో మేలు చేసే ఈ కార్యక్రమంలో ఉదయం పూట వాకింగ్ చేయడానికి వచ్చిన వాకర్స్ విశేష సంఖ్యలో భాగస్వాములయ్యారు. ఆయుర్వేద వైద్యులు విజయలక్ష్మి స్వాదిష్ట సేవా సమితి అధ్యక్షులు ఎం విజయ్ భాస్కర్ రెడ్డి కార్యదర్శి పి శ్రీధర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు ఆర్ రమేష్ రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఔషధ మొక్కల వివరాలకు మరియు ఇలాంటి శిబిరాల కోసం ఔషధ మొక్కల అవగాహన సదస్సుల కోసం ఈ నెంబర్ కు సంప్రదించండి 9908289830

# తల్లి ఉమాదేవి ఆశీస్సులతో ఎదిగిన పిల్లలు

## - మహిళా దినోత్సవ ప్రత్యేకం



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** సమాజాన్ని నిర్మించేది మహిళ. కుటుంబాన్ని నిలబెట్టేది మహిళ. ఒక తల్లి తన పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దగల శక్తి కలిగిన మహత్తరమైన వ్యక్తిత్వం. అలాంటి గొప్ప మహిళల్లో ఒకరు ఉమాదేవి. విద్య, విలువలు, సేవా భావం అనే మూడు బలమైన స్తంభాలపై తన కుటుంబాన్ని నిలబెట్టి, పిల్లలను ఉన్నత స్థాయికి చేర్చిన ఆదర్శ తల్లి ఆమె. ఉమాదేవి ఒక గొప్ప మహిళా ఉపాధ్యాయురాలిగా ఎన్నో తరాలకు విద్యాబుద్ధులు నేర్పారు. బోధన ఆమెకు కేవలం ఉద్యోగం కాదు అది ఒక సేవా ధర్మం. విద్యార్థులకు జ్ఞానం మాత్రమే కాకుండా మంచి విలువలను కూడా అందించడంలో ఆమె ప్రత్యేక గుర్తింపు పొందారు. విద్యారంగంతో పాటు ఆమెకు కళలపై కూడా అపారమైన ఆసక్తి ఉంది. కుట్లు, చిత్రకళ వంటి కళల్లో ఆమెకు ఉన్న ప్రతిభ కుటుంబ సభ్యులను మాత్రమే కాకుండా పరిచయస్తులను కూడా ఆశ్చర్యపరుస్తుంది. ఇంటి బాధ్యతలు, ఉద్యోగం, కళలు ఈ మూడు రంగాలను సమతుల్యం చేస్తూ ఆమె జీవితాన్ని సార్థకం చేసుకున్నారు. ఉమాదేవి పెంచిన విలువలు, ఇచ్చిన ప్రోత్సాహం వల్లనే ఆమె పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగారు. ఆమె పెద్ద కుమార్తె డాక్టర్ టి. రాజా రాణి ప్రస్తుతం మస్కట్‌లో గణితశాస్త్ర ప్రొఫెసర్‌గా పనిచేస్తూ అంతర్జాతీయ స్థాయిలో విద్యారంగానికి సేవలందిస్తున్నారు. కొడుకు టి. గౌరీ శంకర్ ప్రముఖ ఆరబిందో కంపెనీలో జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ పరిశ్రమల రంగంలో తన ప్రతిభను చాటుతున్నారు. మూడవ కుమార్తె డాక్టర్ టి. రాజా రాజేశ్వరి, విద్యా రంగంలో ప్రముఖ పాత్ర పోషిస్తూ విద్యా సంస్థల డైరెక్టర్‌గా సేవలందిస్తున్నారు.

అంతేకాకుండా అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలకు సహాయం చేస్తూ సేవా కార్యక్రమాల్లో ముందున్నారు. అదే విధంగా చిన్న కూతురు టి. పద్మజ, (శ్రీసాయి రాజేశ్వరి విద్యా సంస్థల డైరెక్టర్)గా ఒక గొప్ప మెంటార్‌గా అనేక మందికి మార్గదర్శకత్వం అందిస్తున్నారు. ఇలా పిల్లలందరూ తమ తమ రంగాల్లో విశిష్ట స్థానాలను సంపాదించడంలో వారి తల్లి ఉమాదేవి ఇచ్చిన ఆశీస్సులు, విలువలు, ప్రోత్సాహం ప్రధాన కారణం. పిల్లల విజయాల వెనుక నిలిచిన నిశ్శబ్ద శక్తి ఆమె.

అందుకే ఈ మహిళా దినోత్సవం సందర్భంగా ఉమాదేవి వంటి తల్లులను స్మరించుకోవడం సమాజానికి ఒక ప్రేరణ. కుటుంబాన్ని మాత్రమే కాదు, సమాజాన్ని కూడా మంచి మార్గంలో నడిపించే శక్తి మహిళలలో ఉందని ఆమె జీవితం స్పష్టం చేస్తుంది. మహిళా దినోత్సవం సందర్భంగా ఉమాదేవికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ఆమె సేవా స్ఫూర్తి, తల్లి ప్రేమ, మార్గదర్శకత్వం మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిద్దాం.

### మహిళల సాధికారతకు
# సమాజం తోడ్పాటు అవసరం

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు
- భాజపా కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు : అనుమల్ల చంద్రమౌళి



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భాజపా కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు, సామాజిక సేవా కార్యకర్త అనుమల్ల చంద్రమౌళి మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కుటుంబ వ్యవస్థకు బలమైన ఆధారం కావడంతో పాటు సమాజ అభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. నేటి కాలంలో మహిళలు విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు, వ్యాపారం వంటి అనేక రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ ముందంజలో ఉన్నారని అన్నారు. మహిళల పట్టుదల, ధైర్యసాహసాలు దేశ అభివృద్ధికి కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళలకు గౌరవం, రక్షణతో పాటు సమాన అవకాశాలు కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మహిళలు తమ సామర్థ్యాలను నమ్ముకొని మరింత ముందుకు సాగి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలోని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలను మరోసారి తెలియజేశారు.

# మహిళలకు గౌరవం,అవకాశాలు కల్పించాలి

- మహిళలందరికీ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు
- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సాయి హర్షిణి మేనేజింగ్ డైరెక్టర్ : బండపల్లి అంజన్ కుమార్



**కొడిమ్యాల (ప్రశ్న న్యూస్)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ జగిత్యాల జిల్లా, కొడిమ్యాల మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,సాయి హర్షిణి మేనేజింగ్ డైరెక్టర్ బండపల్లి అంజన్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి అండగా నిలుస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నేటి సమాజంలో మహిళలు విద్య, ఉద్యోగం, రాజకీయాలు, వ్యాపారం వంటి అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారని అన్నారు. మహిళల శక్తి, పట్టుదల దేశ ప్రగతికి బలమని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళలకు గౌరవం, భద్రత, సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, మహిళలు మరింత ధైర్యంగా ముందుకు సాగి తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలోని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరిన దేశాయిపల్లి సర్పంచ్ నిమ్మ భాగ్యలక్ష్మి - శ్రీనివాస్ రెడ్డి



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, దేశాయిపల్లి గ్రామంలో 3 టీఎంసీ ప్రాజెక్ట్ కారణంగా ఇండ్లు, భూములు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం చేయాలని రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను దేశాయిపల్లి గ్రామ సర్పంచ్ నిమ్మ భాగ్యలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి కోరారు.ం

ఈ మేరకు నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపాలని అభ్యర్థిస్తూ సర్పంచ్ లెటర్ ప్యాడ్ ద్వారా లిఖితపూర్వకంగా వినతి పత్రాన్ని అందజేశారు. ప్రాజెక్ట్ కారణంగా ఇళ్లతో పాటు సాగుభూములు కోల్పోతున్న కుటుంబాలకు తగిన పరిహారం, పునరావాసం కల్పించేలా ప్రభుత్వం తో మాట్లాడి సహాయం చేయాలని వారు హరీష్ రావును కోరారు. నిర్వాసితుల సమస్యలు పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హరీష్ రావు హామీ ఇచ్చినట్లు సర్పంచ్ నిమ్మ భాగ్యలక్ష్మి- శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# కొదురుపాక సర్పంచ్ డాక్టర్ కత్తెరపాక మంజుల - సుధాకర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** మహిళా దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం మహిళా దినోత్సవం సందర్భంగా కొదురుపాక గ్రామ సర్పంచ్ డా. కత్తెరపాక మంజుల--సుధాకర్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. కొదురుపాక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం జరిగిన ఈ శిబిరంలో గ్రామ యువత సుమారు 18 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ డా. కత్తెరపాక మంజుల--సుధాకర్ మాట్లాడుతూ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన యువతను అభినందించారు. సమయానికి రక్తం లేక ప్రాణాలు కోల్పోతున్న వారికి ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీధర్, ఉపసర్పంచ్ గోపాల్,కొదురుపాక పాలకవర్గ సభ్యులు,అంగన్‌వాడీ టీచర్లు,డాక్టర్లు,మహిళలు,యువత పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**- మహిళలు అన్ని రంగాలలో రాణించాలి : భావన గౌడ్**



**నాచారం(ప్రశ్న న్యూస్)** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు భావన గౌడ్ పేర్కొన్నారు. మహిళా దినోత్సవ పురస్కరించుకొని నాచారం రాఘవేంద్ర నగర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భావన గౌడ్ స్థానిక మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాలనీలలో మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్న తన దృష్టికి తీసుకొనివస్తే వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఈ సందర్భంగా భావన గౌడ్ తెలిపారు. మహిళలు దృఢ సంకల్పంతో ముందుకు సాగుతూ రంగాలలో రాణించాలని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారు శ్రీకాంత్ గౌడ్, రాజు, శ్రీకాంత్ గౌడ్, ఫసియుద్దీన్, రాజు నాయక్, కృష్ణ రెడ్డి, అశ్వధామరెడ్డి, బాబు రావు, కిషోర్, లత, రాధ, స్థానిక మహిళలు పాల్గొన్నారు

## ప్రజా ప్రభుత్వంతోనే నిరుపేదల

# సొంతింటి కల సాకారం

- ఎమ్మెల్యే సత్యం, సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు
- ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు : సురుగు సురేఖ - నాంపల్లి
- ఘనంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం - కాంగ్రెస్ నేతల హాజరు - శుభాకాంక్షలు



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన సురుగు సురేఖ--నాంపల్లి దంపతులు ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నూతనంగా నిర్మించిన గృహంలో గృహప్రవేశం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మండల కాంగ్రెస్ యువ నాయకులు కొలుపుల ప్రవీణ్ హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సురేఖ--నాంపల్లి మాట్లాడుతూ చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం సహకారంతో తమ చిరకాల వాంఛ అయిన సొంతింటి కల నెరవేరిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంతోనే నిరుపేదల అభివృద్ధి సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి వేంచేపు మండపం ప్రారంభం



**తిరుపతి(ప్రశ్న న్యూస్)** రామచంద్రాపుష్కరని మార్గంలో వెస్ట్ పోలీస్ స్టేషన్ ఎగువభాగంలో శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం స్థలంలో నిర్మించిన అమ్మవారి వేంచేపు మండపాన్ని ఆదివారం ఉదయం మాజీ ఎంపి టిజి వెంకటేష్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. వేంచేపు మండపం ప్రారంభం తరువాత అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం పార్కింగ్ షెడ్ నిర్మాణానికి వారు భూమి పూజ నిర్వహించారు. కన్యకాపరమేశ్వరి అమ్మవారి వేంచేపు మండపం భూమి పూజతోపాటు ప్రారంభోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. ఆర్యవైశ్యలు ఐక్యంగా ఉండి అమ్మవారి వేంచేంపు మండపం నిర్మిచారిని ఆయన వారిని అభినందించారు. ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం కన్యకాపరమేశ్వరి అమ్మవారి వేంచేపు మండపం ప్రారంభోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని టిజి వెంకటేష్ అన్నారు. వేంచేపు మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే పూర్తిగా సహకరించారని చెబుతూ ఆయనను అభినందించారు. ధనుర్మాసంలో గోదాదేవి అమ్మవారు వేంచేపు మండపంలో ఏడు రోజులు ఉంచడం ఆనవాయితీగా వస్తున్నదని నూతన మండపం ఇకపై అమ్మవారిని ఉంచుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దిండికుర్తి నరసింహులు, పసుపర్తి గోపి, సుకుమార్; సుబ్బరాజ, శిరీష తదితరులు పాల్గొన్నారు

# పిఠాపురం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

**- వాస్తవాలు వెల్లడించిన ఆర్డీవో మల్లిబాబు**



**పిఠాపురం(ప్రశ్న న్యూస్)** పిఠాపురం తాసిల్దార్ కార్యాలయం వద్ద పొట్నూరు దుర్గమ్మ , ఆమె కుమారుడు దాలిపర్తి సత్యనాయక్ తాసిల్దార్ సకాలంలో కుల ధృవీకరణ పత్రం ఇవ్వడం లేదని ఆరోపిస్తూ ధర్నా నిర్వహించిన ఘటనపై కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) ఎస్. మల్లిబాబు స్పందించారు. నిన్న సాయంత్రం ప్రముఖ టీవీ ఛానల్స్ సోషల్ మీడియాలో ఈ విషయంపై వచ్చిన వార్తల నేపథ్యంలో అధికారులు వెంటనే స్పందించినట్లు తెలిపారు. సమాచారం అందిన వెంటనే రెవెన్యూ అధికారులు ఘటనపై దృష్టి సారించి సంబంధిత రికార్డులను పరిశీలించారని చెప్పారు. పరిశీలనలో భాగంగా దాలిపర్తి సత్యనాయక్ గతంలో 23 అక్టోబర్ 2021న అప్పటి తాసిల్దార్ కార్యాలయం నుంచి బీసీ -- కుమ్మరి కులానికి చెందిన కుల ధృవీకరణ పత్రాన్ని పొందినట్లు రికార్డుల్లో ఉన్నట్లు వెల్లడించారు. అదే సర్టిఫికెట్‌ను ఆధారంగా చేసుకుని ఆయన పదో తరగతి ఇంటర్మీడియట్ చదివినట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం మళ్లీ ఎస్సీ రిజర్వేషన్ పొందేందుకు ఈ నెల 6వ తేదీన ఈ-సేవ ద్వారా దరఖాస్తు చేసినట్లు గుర్తించామని చెప్పారు. దరఖాస్తు చేసిన వెంటనే 24 గంటల్లో కుల ధృవీకరణ పత్రం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు దిగడం సమంజసం కాదన్నారు. దరఖాస్తుదారు తల్లి పొట్నూరు దుర్గమ్మ ఎస్సీ కులానికి చెందినవారని, తండ్రి బీసీ, కుమ్మరి కులానికి చెందినవారని పేర్కొన్నారు. ఇంటర్‌కాస్ట్ మ్యారేజ్‌కు సంబంధించిన సర్టిఫికెట్ వంటి అంశాలను పూర్తిగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఒక రోజులోనే పూర్తి స్థాయి పరిశీలన చేసి సర్టిఫికెట్ ఇవ్వడం సాధ్యం కాదన్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ చేపట్టినట్లు ఆర్డీవో తెలిపారు. గతంలో పొందిన కుల ధృవీకరణ పత్రం, ప్రస్తుత దరఖాస్తు వివరాలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించిన తరువాతే తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. అసత్య ఆరోపణలు చేస్తూ కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వహించడం సరైంది కాదని, ప్రజలు వాస్తవాలను అర్థం చేసుకోవాలని ఆర్డీవో ఎస్. మల్లిబాబు సూచించారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో

# ఘనంగా మహిళా దినోత్సవం

**- పలు రంగాల్లో విశిష్ట సేవలందించిన మహిళలకు సన్మానం**



**మంగళగిరి(ప్రశ్న న్యూస్)** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం మంగళగిరి ఆత్మకూరు బైపాస్ రోడ్ నందు గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా విభాగ నియోజకవర్గ అధ్యక్షురాలు ఫిలోమినా ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం మహిళలు ఉత్సాహం, చైతన్యంతో అంబరాన్నంటింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా నియోజవర్గ సమన్వకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు, డాక్టర్ "పి. గిరిజ, డాక్టర్" బి. సౌమ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గంలోని మాజీ ఎంపీపీలు,జడ్పిటీసీలు, సర్పంచులు వార్డు కౌన్సిలర్స్ కు 44మంది మహిళా ప్రజా ప్రతినిధులను శాలువాలు కప్పి ఘనంగాలి సన్మానించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్య, రాజకీయాలు, వ్యాపారం, సేవా రంగం వంటి ప్రతి విభాగంలో మహిళలు ముందంజలో నిలుస్తూ సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొంటూ మహిళలు ప్రతి రంగంలో మరింతగా ముందుకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు. మీడియాతో ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి మాట్లాడుతూ. ముందుగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాను మహిళలంటే ఓ స్త్రీ కాదు ఓ శక్తి అని ఆకాశంలో సగం అవకాశం లో సగమని మా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గుర్తించి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, మమ్మల్ని ముందుకు తీసుకు వెళ్లిన ఘనత మా జగనన్నది మహిళలను ఆర్థికంగా ఆదుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి ఆయన ప్రభుత్వంలో 3 లక్షల కోట్లు రూపాయలు మహిళలకు ఆర్థిక సహాయం అందించారు. ఏ పథకం ప్రవేశపెట్టిన కేంద్ర బిందువుగా మహిళలను పెట్టి పథకాలను అమలు చేశారు. మహిళలను ఆర్థికంగా, రాజకీయంగా బలపడాలని ఆయన మహిళల కోసం చాలా కృషి చేశారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మంత్రి పదవులు కూడా మహిళలకు ఇస్తూ మహిళా పక్షపాతిగా గుర్తింపు వచ్చింది. మహిళల మీద గౌరవంతో వారికి ఎటువంటి ఇబ్బందులు రాకూడదని దిశ చట్టం తీసుకువచ్చారు. మా జగనన్న ప్రభుత్వం మహిళా సాధికార ప్రభుత్వమైతే ఈ కూటమి ప్రభుత్వం మహిళలను సాధించే ప్రభుత్వం అని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగ జాయింట్ సెక్రెటరీ భూక్య. షాలిని, జిల్లా యాక్టివిటీ కార్యదర్శి మల్లవరపు. సుధారాణి, మంగళగిరి పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలు సంకె. సునీత, మంగళగిరి రూరల్ అధ్యక్షురాలు లింగినేని. సత్యవతి, మంగళగిరి రూరల్ మహిళా ఉపాధ్యక్షురాలు లక్ష్మీ శెట్టి. రాణి ప్రియ, తాడేపల్లి పట్టణ మహిళా అధ్యక్షురాలు దర్శి విజయశ్రీ, తాడేపల్లి రూరల్ మహిళా అధ్యక్షురాలు గోర. నాగ స్రవంతి, దుగ్గిరాల మండల మహిళా అధ్యక్షురాలు గొడవత్తు సంసోనమ్మ, తాడేపల్లి మాజీ ఎంపీపీ ప్రాతూరు లలిత కుమారి, మెల్లెంపూడి మాజీ ఎంపీటీసీ బొమ్మ రెడ్డి. సునీతా పాల్గొన్నారులి ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# నల్లగండ్లలో మహిళా దినోత్సవం వేడుకలు 5కే రన్‌కు విశేష స్పందన





**శేర్లింగంపల్లి(ప్రశ్న న్యూస్)** నల్లగండ్ల ప్రాంతంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నాసా కమ్యూనిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 5కే కమ్యూనిటీ రన్‌కు విశేష స్పందన లభించింది. ఆదివారం ఉదయం నల్లగండ్లలోని సాధన ఇన్ఫినిటీ స్కూల్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు హాజరయ్యారు. కార్యక్రమానికి ముందు పాల్గొన్నవారికి జుంబా వార్మ్-అప్ సెషన్ నిర్వహించి, అనంతరం 5 కిలోమీటర్ల పరుగు ప్రారంభించారు. ఆరోగ్యం, ఐక్యత మరియు ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని వయస్సుల వారు పాల్గొనగా చిన్నారులకు ఉచితంగా 5కే పరుగులో పాల్గొనే అవకాశం కల్పించారు.

పాల్గొన్న వారికి నిర్వాహకులు రిఫ్రెష్‌మెంట్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ నాయకులు మంత్రి ప్రగడ సత్యనారాయణ, ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. కాలనీ ప్రజలు ఒకే సంఘంగా కలిసి పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు. అలాగే నాసా సీజన్-1 కార్యక్రమాలకు ఇది గ్రాండ్ కర్టెన్ రైజర్‌గా నిర్వహించినట్లు పేర్కొన్నారు.

# ఇన్చార్జి మంత్రి పొన్నంపై
# గ్రేటర్ వాసుల ఆగ్రహం



- ప్రజల సమస్యలు వినే ఓపిక మంత్రి పొన్నంకు లేదుగా.?
- గేట ముందు నిలబడతారు, సమస్య వినకుండానే బయటికి పంపించి వేస్తాడు
- మంత్రి తీరుపై విమర్శలు వస్తే బీసీ కార్డ్ ఉపయోగిస్తారన్న విమర్శలు
- గ్రేటర్ హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి పొన్నం తీరుపై తలలు పట్టుకుంటున్న కాంగ్రెస్ నేతలు
- మంత్రి మాటల్లో ఉన్నంత పనితీరు చేతలలో ఏమాత్రం లేకపాయే అంటున్న కార్యకర్తలు
- మంత్రి కోసం ప్రజలు గంటల కొద్ది పడిగాపులు, ఎప్పుడు వస్తాడో తెలియదు ఎప్పుడు వెళితాడో తెలియదు
- ప్రజలకు సమయమే ఇవ్వని మంత్రి పొన్నం ప్రజా సమస్యలు ఎలా తీరుస్తాడంటూ ప్రశ్నలు
- గ్రేటర్ హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రిగా తొలగించాలంటూ రేవంత్ రెడ్డికి నాయకుల విన్నపాలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాజకీయ నాయకుల వ్యవహారం ఎలా ఉంటదంటే ఓడిపోయినప్పుడు ప్రజలే నా దేవుళ్ళు ప్రజలకు ఏమైనా చేస్తా నా సొంత డబ్బులతో అయినా ప్రజలను ఆదుకుంటా ఇలా కల్లిబొల్లి కబుర్లు చెప్పి ఓట్లు అడ్డుని గెలుస్తారు. అంతే అధికారం ఒక్కసారి వచ్చిందే ఓటేసి గెలిపించిన ప్రజలు అప్పుడు వాళ్లకు బానిసలుగా కనిపిస్తారు. వాళ్లకు ఏమాత్రం అవగాహన లేకపోయినా ఇక వారు చెప్పిందే వేదం, ప్రజల కోసం సొంత ఖర్చు కాదు కదా ప్రభుత్వం ఇచ్చే నిధులు కూడా రూపాయి పెట్టరు, అంతా తమ ఖాతాల్లో వేసుకుంటారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రజా ప్రతినిధుల గెలిచిన వాళ్లకు ప్రజలు వాళ్ల కార్యాలయాలు వచ్చినప్పుడు "రిస్క్ అలవెన్స్" (ప్రజల అవసరాల కోసం, టి బిస్కెట్ ఇతర రాత్ర) కోసం ప్రభుత్వం నిధులు ఇస్తుంది అవి ఎంతమంది ప్రజాప్రతినిధులు ఖర్చు చేస్తారు. బిస్కెట్ల మాట దేవుడెరుగు కనీసం ఇంటికి కార్యాలయాలకు వెళ్లిన కార్యకర్తలకు ప్రజలకు "టి" కానీ "కాఫీ" కానీ ఇవ్వరు అంతా ఎందుకు కనీసం తాగడానికి నీళ్లు కూడా ఇవ్వని దుస్థితి, ఎంతమంది ప్రజాప్రతినిధులు ప్రజలకు ఇస్తున్నారో వాళ్ళ విజ్ఞతకే తెలియాలి. వాళ్లే ఆత్మ పరిశీలన చేసుకోవాలి. మరి వీళ్ళు ప్రజల సేవ కోసం మాట్లాడతారు కనీసం తాగడానికి నీళ్లు కూడా ఇవ్వనివారు అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మాకొద్దు బాబోయ్ ఈ మంత్రి..

గ్రేటర్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. నగర ప్రజల సమస్యలు పరిష్కరించాలనే ఆశతో ప్రజలు వస్తున్నా, గంటల కొద్దీ ఎదురు చూసి నిరాశతో తిరిగి వెళ్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం 8 గంటలనుండి 12 గంటల వరకు వేచి చూడాలని మంత్రి ఎప్పుడు ప్రజల సమస్యలు వినడానికి వస్తాడో ఆయనకే తెలియదు. ఒకవేళ తయారై వచ్చిన ఆగమాగం గందరగోళం. గేటు కాడ నిలబడి రెండు నిమిషాలు కూడా ప్రజల సమస్యలు అస్సలు వినడు, వాళ్లు ఇచ్చే వినతి పత్రాలు తీసుకొని వాళ్ల పిఏలకు ఇచ్చి బయటికి తోసి వేస్తారన్న ఆరోపణలు ఉన్నాయి. మంత్రికి సమస్యలు చెప్పుకోవడానికి వచ్చి గంటల కొద్ది నిరీక్షణ చేసిన ఓపిక లేని మంత్రి మాకొద్దు అంటూ గ్రేటర్ హైదరాబాద్ వాసులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించుకుంటున్నారు. ఇక మంత్రుల గన్మెన్ల హడావుడి అంతా ఇంతా కాదు అబ్బో సాక్షాత్ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి దగ్గర కూడా ఇంత ఓవరాక్షన్ ఉండదు కానీ తెలంగాణలో ముఖ్యమంత్రి మంత్రుల పి.ఏ గన్ మెన్ ల హడావుడి చూస్తే నవ్వొస్తుంది మూడునాళ్ల ముచ్చట కూడా గిట్ల చేయాలా అనిపిస్తోందని ప్రజలు నవ్విపోతున్నారు.



## గ్రేటర్ ఇన్‌చార్జ్ మంత్రిగా పొన్నం పూర్తిగా విఫలమా.?

గ్రేటర్ హైదరాబాద్‌కు ఇన్‌చార్జ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొన్నం ప్రభాకర్ పై రోజురోజుకూ ప్రజల నుండి తీవ్ర విమర్శలు పెరుగుతున్నాయి. ప్రజల సమస్యలను వినే ఓపిక అస్సలు లేకపోవడం, వినిన సమస్యలకు పరిష్కారం చూపే చర్యలు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రజలు తమ సమస్యలతో మంత్రి కార్యాలయానికి, మినిస్టర్ క్వార్టర్స్ కు వస్తే గంటల కొద్దీ పడిగాపులు కాయాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచే కార్యాలయం ఎదుట వేచి చూసినప్పటికీ చివరకు మంత్రి వద్దకు చేరుకునే అవకాశం కూడా రాకపోవడం సాధారణమైందని బాధితులు వాళ్ల బాధని చెబుతున్నారు.

## సమస్యల పరిష్కారం కాకుండా నిరాశే మిగులుతోందా.?

గ్రేటర్ పరిధిలో రహదారులు, డ్రైనేజ్, చెత్త సమస్యలు, అక్రమ నిర్మాణాలు, వీధి దీపాలు, నీటి సమస్యలు వంటి అనేక సమస్యలతో ప్రజలు అధికారులను ఆశ్రయిస్తుంటారు.

వారు స్పందించకపోవడంతో పాటు ప్రజలను ఇబ్బంది పెట్టే వాటిపై చివరి ఆశగా మంత్రి పొన్నం వద్దకు వెళ్లినా అక్కడ కూడా సమస్యలకు పరిష్కారం లభించడం లేదని విమర్శలు వస్తున్నాయి. కొంతమంది కాంగ్రెస్ మంత్రుల దగ్గరికి పోవడమే తమ బుద్ధి తక్కువ అనుకోవడంతోపాటు సమయం, ప్రయాణ కష్టం, డబ్బులు వృధా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రుల వ్యవహారంతో కాంగ్రెస్ పై ప్రజల ఆగ్రహం..

మంత్రికి సమస్య విని ఓపిక ఉండదు, పరిష్కారం మాత్రం అసలే ఉండదు. అనే వ్యాఖ్యలు కూడా ప్రజల్లో వినిపిస్తున్నాయి. సమస్య తీరుతుందనే ఆశతో వచ్చే ప్రజలకు చివరకు మిగిలేది నిరాశ మాత్రమేనని అంటున్నారు. గంటల సమయం వృథా చేసుకొని తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పలువురు మండిపడుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న అసహనందానికి తోడు ప్రభుత్వంలో మంత్రుల వ్యవహార శైలిపై కూడా ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వానికి కేవలం రెండేళ్ల పూర్తవుతున్న సమయంలోనే మంత్రులపై ఇలాంటి తీవ్ర విమర్శలు రావడం ఆందోళన కలిగించే అంశమని విశ్లేషకులు అంటున్నారు.ప్రజలు ఆశించిన విధంగా పాలన లేకపోతే వచ్చే మూడు సంవత్సరాలు ఎలా ఉంటాయన్న ప్రశ్న కూడా ఇప్పుడు ప్రజల్లో వినిపిస్తోంది. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే ఇక ముందు మిగిలిన కాలంలో ప్రజలకు నరకమేనా.? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.ప్రజల సమస్యలు వినే సంస్కృతి ప్రజా ప్రతినిధులకు చాలా అవసరం ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలు వినడం, వాటికి పరిష్కారం చూపడం ప్రజా ప్రతినిధుల ముఖ్య బాధ్యత. కానీ ప్రస్తుతం తెలంగాణలో ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రజలు ఎంతో ఆశతో వచ్చే కార్యాలయాలు నిరాశతో తిరిగి వెళ్లే కేంద్రాలుగా మారితే అది పాలనకు మంచిది కాదని ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ తన వ్యవహార శైలిని మార్చుకొని ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ముఖ్యంగా ఓపిక తెచ్చుకొని సాధ్యమైనంత త్వరగా ఉదయం ప్రజల ముందుకు రావాలని లేకపోతే ప్రజా ఆగ్రహం మరింత పెరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. దీనితో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర ప్రభావం పడి అసలు ఉనికికే నష్టం తెచ్చే పరిస్థితులు ఏర్పడతాయని విశ్లేషకులు సూచిస్తున్నారు.

# ఇళ్లలోంచి బయటికి రావొద్దు
## - ఇరాన్ ప్రజలకు అమెరికా హెచ్చరిక



న్యూయార్క్ (ప్రశ్న న్యూస్) ఇరాన్ పౌరులకు అమెరికా సైన్యం ఆదివారం కీలక హెచ్చరిక జారీ చేసింది. ఇరాన్ సైన్యం జనావాసాల మధ్య నుంచే డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగిస్తున్నందున ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సూచించింది. ఈ వ్యూహం వల్ల లక్షలాది మంది సామాన్యుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, దాడులు తీవ్రమవుతున్న వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్ కామ్) ప్రకారం.. ఇరాన్ మిలటరీ డెజ్ ఫుల్, ఇస్ఫహాన్, షిరాజ్ వంటి రద్దీగా ఉండే నగరాల నుంచి తమ కార్యకలాపాలు సాగిస్తోంది. ఇలాంటి ప్రాంతాలను సైనిక అవసరాలకు వాడటం వల్ల అంతర్జాతీయ చట్టాల ప్రకారం అవి రక్షణ హోదాను కోల్పోతాయని, ప్రతీకార దాడులకు గురయ్యే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఇరాన్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అమాయక ప్రజల ప్రాణాలను పణంగా పెడుతోందని సెంట్ కామ్ కమాండర్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ ఆరోపించారు. ఇరాన్ తమ పొరుగు దేశాల్లోని పౌర విమానాశ్రయాలు, హోటళ్లపై కూడా విచక్షణారహితంగా దాడులు చేస్తోందన్నారు.తాము పౌరులకు హాని కలగకుండా సాధ్యమైనంత వరకు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అయితే ఇరాన్ సైనిక స్థావరాలుగా వాడుకుంటున్న ప్రాంతాల్లో భద్రతకు గ్యారంటీ ఇవ్వలేమని అమెరికా స్పష్టం చేసింది. ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్ వందల కొద్దీ క్షిపణులను ప్రయోగించినప్పటికీ, తమ ప్రతిఘటనతో ఆ వేగం తగ్గిందని పేర్కొంది. మరోవైపు, ఉద్రిక్తతల నేపథ్యంలో మధ్యప్రాచ్యం నుంచి అమెరికన్లను సురక్షితంగా తరలించే ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. ఫిబ్రవరి 28 నుంచి ఇప్పటివరకు 32,000 మందికి పైగా అమెరికన్లు క్షేమంగా స్వదేశానికి చేరుకున్నారని అసిస్టెంట్ సెక్రటరీ డైలాన్ జాన్సన్ తెలిపారు. ఒమన్, కువైట్, సౌదీ అరేబియా, యూఏఈ తదితర దేశాల నుంచి ప్రత్యేక విమానాల ద్వారా తరలింపు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

# బెంగళూరులో సందడి చేసిన జూనియర్ ఎన్టీఆర్
## - కిమ్స్ హాస్పిటల్ స్పెషాలిటీ బ్లాక్‌ను ప్రారంభించిన ఎన్టీఆర్




బెంగుళూరు (ప్రశ్న న్యూస్) టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ తన కొత్త సినిమా లుక్‌తో అభిమానులను ఆశ్చర్యపరిచారు. ఆదివారం బెంగళూరులోని కిమ్స్ హాస్పిటల్‌లో నూతనంగా నిర్మించిన స్పెషాలిటీ బ్లాక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'డ్రాగన్' చిత్రం కోసం పూర్తిగా మారిపోయిన ఆయన మేకోవర్ అందరి దృష్టినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ తన తాత, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావును గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. "కర్ణాటకకు రావడం అమ్మమ్మ వాళ్ల ఇంటికి వచ్చినట్లు ఉంటుంది. 1983 మార్చి 20న ఇదే ఆసుపత్రికి మా తాతగారు శంకుస్థాపన చేశారు. మళ్లీ ఇన్నేళ్లకు అదే నెలలో నేను ఇక్కడికి రావడం నా పూర్వజన్మ సుకృతం. ఇది తాతగారి ఆశీస్సులు, మీ అందరి ప్రేమ వల్లే సాధ్యమైంది" అని అన్నారు.ఆయన్ను చూసేందుకు ఆసుపత్రి వద్దకు అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ వారికి అభివాదం చేస్తూ, వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. "డాక్టర్ అయితే ఏ స్పెషలిస్ట్ అవుతారు?" అన్న ప్రశ్నకు, తనకు పిల్లలంటే ఇష్టం కాబట్టి పీడియాట్రిషియన్ అవుతానని సమాధానమిచ్చారు. ప్రస్తుతం ఎన్టీఆర్ 'డ్రాగన్' సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ సినిమా కోసం ఆయన చెవికి రింగ్ పెట్టుకుని కొత్త హెయిర్‌స్టైల్‌తో కనిపించారు. ఈ చిత్రంలో ఆయన సరసన రుక్మిణీ వసంత్ నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎన్టీఆర్ పుట్టినరోజైన మే 20న సినిమా ఫస్ట్ లుక్ విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది.

# హిందూ ఆలయాలలో భక్తులకు జరుగుతున్న అన్యాయం

## - సికింద్లాపూర్ ఆలయంలో భక్తుల ఆవేదన
## - భక్తులపై ప్రధాన అర్చకులు ధనుంజయ శర్మ ఓవరాక్షన్




**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** హిందూ ఆలయాలు భక్తుల విశ్వాసానికి ప్రతీకలు. భక్తులు తమ కష్టాలను దేవుడి ముందు ఉంచుకుని శాంతి కోసం ఆలయాలను ఆశ్రయిస్తారు. కానీ కొన్ని చోట్ల దేవాలయాలు భక్తి కంటే అధికారుల, అర్చకుల ఆటబొమ్మలుగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా మెదక్ జిల్లా శివంపేట్ మండల్ పరిధిలోని సికింద్లాపూర్ ఆలయంలో భక్తులు ఎదుర్కొంటున్న పరిస్థితులు ఇదే విషయాన్ని బహిర్గతం చేస్తున్నాయి.జాతర సందర్భంగా వేలాది మంది భక్తులు సికింద్లాపూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి తరలివస్తున్నారు. దేవుడి దర్శనం చేసుకుని ప్రసాదం తీసుకుని వెళ్లాలనే ఆత్మీయతతో వచ్చే భక్తులకు ఆలయ నిర్వహణ మాత్రం పూర్తి నిరాశనే మిగులుస్తోంది. భక్తులకు సరైన సౌకర్యాలు లేకపోవడం, ప్రసాదం కూడా ఇవ్వకపోవడం వంటి ఘటనలు అక్కడ సాధారణంగా మారిపోయాయని భక్తులు వాపోతున్నారు.ప్రత్యేకంగా ఆలయ ప్రధానార్చకులు ధనుంజయ శర్మ వ్యవహార శైలి పై భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దేవాలయం అంటే వినయం, సేవ భావం ఉండాల్సింది పోయి ఓవరాక్షన్‌తో భక్తులను తిడుతూ, పట్టించుకోకుండా, నేను ఏది చెబితే అదే కరెక్ట్ అంటూ వ్యవహరిస్తున్నారని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. దేవుడి సేవ చేసే స్థానంలో ఉన్న వ్యక్తి భక్తులను గౌరవించకపోవడం ఆలయ పరంపరకు మచ్చ తెస్తోందని వారు అంటున్నారు.ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఆలయానికి వచ్చే భక్తులకు చిటికెడు ప్రసాదం కూడా ఇవ్వడం లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవో శశిధర్ ఉన్నప్పటికీ భక్తుల సమస్యలను అసలు పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదని ఈవో అందుబాటులో ఉండడం లేదని స్థానికులు చెబుతున్నారు. ప్రధాన అర్చకుల వ్యవహారంపై కమిషనర్ స్పందించి వెంటనే ఇక్కడి నుండి ట్రాన్స్ఫర్ చేయాలని భక్తులు కోరుతున్నారు. కమిషనర్ ఆదేశాలు ఉన్న ప్రతిరోజు భక్తులకు చిటికెడు ప్రసాదం కూడా పెట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.ఇదే




సమయంలో జాతర సందర్భంగా ఆలయానికి భారీగా ఆదాయం వస్తున్నట్లు సమాచారం. హారతులు, ప్రత్యేక పూజలు, విరాళాలు, ఇతర సేవల రూపంలో రోజుకు వేలాది రూపాయలు ఆలయ ఖజానాలోకి రావాల్సి ఉండగా, ఆ డబ్బులు నిజంగా దేవాలయ ఖాతాలోనే జమ అవుతున్నాయా. లేక ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయా అనే ప్రశ్నలు ఇప్పుడు భక్తులలో తలెత్తుతున్నాయి.హారతి డబ్బుల విషయంలో కూడా స్పష్టత లేకపోవడం పరిస్థితిని మరింత అనుమానాస్పదంగా మారుస్తోంది.



భక్తులు ఇచ్చే డబ్బులు దేవాదాయశాఖ ఖాతాలోకి వెళ్తున్నాయా.? లేక పంతుల్ల చేతుల్లోనే మిగిలిపోతున్నాయా.? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.హిందూ ఆలయాలు భక్తి, నమ్మకానికి నిలయాలు కావాలి గానీ అవినీతి, నిర్లక్ష్యానికి కేంద్రాలుగా మారకూడదని భక్తులు చెబుతున్నారు. సికింద్లాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో జరుగుతున్న వ్యవహారాలపై దేవాదాయశాఖ ఉన్నతాధికారులు, కమిషనర్ వెంటనే దృష్టి సారించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.భక్తుల సౌకర్యాలు మెరుగుపర్చడం, ప్రతిరోజు ప్రసాదం పంపిణీ చేయడం, ఆలయ ఆదాయం పూర్తిగా ప్రభుత్వ ఖాతాల్లోకి వెళ్లేలా పారదర్శక వ్యవస్థ తీసుకురావడం అత్యవసరమని స్థానికులు అంటున్నారు. లేకపోతే దేవాలయాలపై ప్రజల నమ్మకం దెబ్బతింటుందని వారు హెచ్చరిస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588